RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 336, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 11 - మార్చి - 2026 , వెల రూ.5/-

## ఇరాన్‌తో యుద్ధంలో మేమే గెలుస్తున్నాం..
## డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన



'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో 51 ఇరాన్ నౌకలను ధ్వంసం చేశామని వెల్లడి

ఇరాన్ క్షిపణి సామర్థ్యం 10 శాతానికి పడిపోయిందన్న ట్రంప్

## చరిత్ర సృష్టించిన టీమిండియాకు బీసీసీఐ అభినందనలు

వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియా



ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో ఘనవిజయం

టైటిల్ నిలబెట్టుకున్న తొలి జట్టుగా, స్వదేశంలో గెలిచిన తొలి దేశంగా రికార్డ్

## నేపాల్ ఎన్నికల్లో ఆర్ఎస్పీ ప్రభంజనం...
## పాత పార్టీలను తుడిచిపెట్టిన బాలెన్ షా పార్టీ

నేపాల్ ఎన్నికల్లో యువ పార్టీ ఆర్ఎస్పీ ప్రభంజనం



మూడింట రెండొంతుల మెజారిటీ దిశగా ఆ పార్టీ పయనం

మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ సహా అనేకమంది హేమాహేమీల ఓటమి

## 135 ప్రాంతాల్లో 600 ఛార్జింగ్ యూనిట్లు

- పీఎం ఈ-డ్రైవ్ తొలిదశలో ఏర్పాటు
- ఏప్రిల్‌లో టెండర్లు పిలిచేందుకు నెడ్‌క్యాప్ సిద్ధం
- విద్యుత్ వాహనాల వినియోగం భారీగా పెరుగుతుందని ప్రభుత్వ అంచనా

# పాపాలు చేశారు... ప్రాణాలు తీశారు

## రెవెన్యూ వ్యవస్థను గాడిన పెట్టేందుకు 20 నెలలు పట్టింది

### భగీరథ స్ఫూర్తితో సీమలో ప్రతి ఎకరాకు నీరు



అమరావతి: 'గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. మూడు పార్టీలు కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేశాం. రాష్ట్రానికి పూర్వవైభవాన్ని తీసుకొస్తామన్న మా మాటను నమ్మి అధికారం ఇచ్చారు. నంద్యాల జిల్లాలో పార్లమెంట్ సహా 8మందిని గెలిపించారు. సీమలో 7 సీట్లు తప్ప అన్నింటా కూటమి అభ్యర్థులను గెలిపించారు. ప్రజాహితం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోంది'అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.'గత ప్రభుత్వంలో అన్నీ కుంభకోణాలు, వివాదాలే. 30 వేల మంది కల్తీ మద్యం తాగి ప్రభుత్వంలో చనిపోయారు. ఎక్సైజ్ శాఖలో నెలకు రూ.100 కోట్లు అవినీతి చేశారు. పేదల ఆరోగ్యానికంటే వారికి డబ్బులే ముఖ్యం. ప్రజల జీవితాలు, ఆరోగ్యంతో ఆడుకున్నారు. తిరుమల లడ్డూలో వాడే నెయ్యిని కూడా కల్తీ చేశారు. తిరుమల లడ్డూ కల్తీ, మద్యం అవినీతి, భూ దోపిడీ వంటి వాటిని ప్రక్షాళన చేస్తున్నాం... వాటిపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లడ్డూ విషయంలో సీబీఐ ఇచ్చిన రిపోర్టుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మిగతా..2లో

## అవి ప్రభుత్వ హత్యలే: షర్మిల
### రాజమండ్రి కల్తీ పాల ఘటనలో 11 మంది మృతి



- ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని షర్మిల తీవ్ర ఆరోపణ
- 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండానే వ్యాపారం జరిగిందని విమర్శ
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- బాధితులను పరామర్శించని జగన్‌పై కూడా విమర్శలు మిగతా..2లో

## జమిలి ఎన్నికల వల్ల రాష్ట్ర ఎన్నికల ప్రాధాన్యత తగ్గుతుంది
: ఎంకే స్టాలిన్



కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి అధికారాలన్నీ వెళతాయన్న స్టాలిన్

అసలు సమస్య కంటే దారుణమైన పరిణామాలకు దారితీస్తుందని ఆందోళన

జమిలి ఎన్నికలతో జాతీయస్థాయి పార్టీలకే ప్రయోజనమని ఆందోళన

తమిళనాడు : వన్ నేషన్ వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికలు) వల్ల రాష్ట్ర ఎన్నికల ప్రాధాన్యత తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి అధికారాలన్నీ వెళతాయని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మండిపడ్డారు. జమిలి ఎన్నికల విధానంపై ఆయన స్పందిస్తూ, ఈ విధానం దేశానికి ఒక పరిష్కారం చూపిస్తుందేమో కానీ, మిగతా..2లో

## తెలుగు వర్సిటీల మధ్య వివాదం.. ఏపీ వీసీకి తెలంగాణ లీగల్ నోటీసులు

ఏపీ తెలుగు వర్సిటీకి తెలంగాణ వర్సిటీ లీగల్ నోటీసు

సంగీత, నృత్య కళాశాలల పరీక్షల నోటిఫికేషన్‌పై అభ్యంతరం

విభజన పూర్తవనందున కాలేజీలు తమ పరిధిలోనే ఉన్నాయని తెలంగాణ వాదన

ప్రభుత్వం తరపున సమాధానమిస్తామన్న ఏపీ వర్సిటీ వీసీ

ఇటీవలే తెలంగాణ వర్సిటీ పేరును 'సురవరం ప్రతాపరెడ్డి'గా మార్చిన వైనం




అమరావతి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య మరో వివాదం తెరపైకి వచ్చింది. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం గడిచినా ఆస్తుల పంపకాలు ఇంకా పూర్తికాని నేపథ్యంలో రెండు రాష్ట్రాల తెలుగు విశ్వవిద్యాలయాల మధ్య న్యాయపోరాటం మొదలైంది. ఏపీలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి మిగతా..2లో

## ఉద్యోగం వచ్చింది కదా అని సమాజంతో పనిలేదన్న భావన రావొద్దు....

### బాధ్యత మరింతగా పెరిగిందని గుర్తించాలి: పోలీసులతో సీఎం రేవంత్ రెడ్డి



'పోలీస్ శాఖ మానవీయ దృక్పథం కలిగి ఉండాలి. కింది స్థాయి సిబ్బందికి ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చినప్పుడే మంచి ఫలితాలు, గుర్తింపు వస్తుంది'అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.'2002 సంవత్సరంలో పోలీస్ రిట్రీట్ కార్యక్రమం తర్వాత ఇప్పుడు మళ్లీ రిట్రీట్ జరుపుకుంటున్నాం. సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, నేరాలు, నేరాల స్వరూపం చర్చించుకుని అవగాహన కల్పించినప్పుడు తెలంగాణ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడుతుంది'అని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్ధేశం చేశారు.

హైదరాబాద్: భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఎదుర్కొనడానికి పోలీసు శాఖ సర్వసన్నద్ధం కావలసిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాబోయే 25 సంవత్సరాలకు అవసరమైన కార్యాచరణపై చర్చించి ప్రణాళికలు రూపొందించుకోవాలని మిగతా..2లో

## కొత్త బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించాలి



- సంక్షేమ పథకాలకు రూ.లక్ష కోట్లకు పైనే..!
- వ్యవసాయ, విద్యుత్ రాయితీలకు రూ.45 వేల కోట్లు
- మూసీ పునరుజ్జీవం, గ్యారంటీ హామీలకు మరిన్ని..
- 20న శాసనసభలో భట్టి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో సమావేశాలు



## బాధితులకు న్యాయం చేయాలి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అరెస్ట్...హైదరాబాద్‌కు తరలింపు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్ట్ చేశారు.వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఖమ్మంలో కవిత నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు.విశారదన్ మహారాజ్, కవితలు అంబేద్కర్ భవన్‌లో నిరవధిక నిరాహార దీక్షకు దిగారు. అయితే మంగళవారం తెల్లవారు జామున ఇద్దరినీ ఖమ్మం పోలీసులు అరెస్ట్ చేశారు.

## అందుకే ఢిల్లీ కాలుష్యాన్ని, బెంగళూరు ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నాయి

### పాలకులకు దూరదృష్టి లేకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తున్నాయన్న సీఎం

కొత్త సవాళ్లు ఎదుర్కోవాలంటే పోలీసు అధికారులు అప్ గ్రేడ్ కావాలన్న ముఖ్యమంత్రి

సమస్యను బాగా అర్థం చేసుకుంటే సగం పరిష్కారం లభించినట్లే అన్న సీఎం



హైదరాబాద్: దేశ రాజధాని ఢిల్లీ అత్యంత తీవ్రమైన కాలుష్యాన్ని ఎదుర్కొంటోందని, బెంగళూరును ట్రాఫిక్ సమస్య వేధిస్తోందని, ముంబై, చెన్నై నగరాలు వరద సమస్యలను చూస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు దూరదృష్టి లేకపోవడం వల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని అన్నారు. పోలీసు అధికారుల రీట్రీట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారానే పోలీసు శాఖకు గౌరవం పెరుగుతుందని అన్నారు. కొత్త కొత్త మార్గాల్లో నేరాలు జరుగుతున్నాయని, ఇవి పోలీసులకు సవాళ్లుగా మారుతున్నాయని అన్నారు. భౌతికంగా కనిపించని నేరాలను కనిపెట్టడం సవాళ్లతో కూడుకున్నదని అన్నారు. కొత్త సవాళ్లు ఎదుర్కోవాలంటే పోలీసు అధికారులు అప్ గ్రేడ్ కావాలని అన్నారు. సమస్యను బాగా అర్థం చేసుకుంటే సగం పరిష్కారం లభించినట్లేనని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు బాగుండాలని అన్నారు. శాంతిభద్రతలు బాగున్న రాష్ట్రాలకే పెట్టుబడులు బాగా వస్తున్నాయని అన్నారు. దేశ జనాభాలో తెలంగాణ వాటా 2.5 శాతం కాగా, జీడీపీలో మాత్రం 5 శాతం అందిస్తోందని అన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతానికి చేరాలనేది తమ ఆశయమని అన్నారు.

# హిట్స్ బి.ఎడ్ కాలేజీపై విద్యార్థుల ఆవేదన
## ఫీజుల గందరగోళం, సర్టిఫికెట్లు ఇవ్వక ఆలస్యం




నేటి శుభోదయ వికారాబాద్ 10మార్చి : వికారాబాద్ హిట్స్ బిఎడ్ కాలేజీలో అకడమిక్ ఇయర్ 2021--2023 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు కాలేజీ యాజమాన్యంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ప్రకారం, కాలేజీ యాజమాన్యం తమ వద్ద ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేసి, కట్టిన ఫీజులకు సరైన రిసిప్ట్ కూడా ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. కొంతమంది విద్యార్థులు ఎక్కువ మొత్తంలో ఫీజులు చెల్లించినప్పటికీ, తక్కువ ఫీజులు మాత్రమే చెల్లించినట్లు చూపుతూ కాలేజీ యాజమాన్యం వ్యవహరిస్తోందని వారు చెబుతున్నారు. ఇలా గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు సంబంధించిన ముఖ్యమైన విద్యా సర్టిఫికెట్లను ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యం ఆలస్యం చేస్తూ, విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందించిన ఓటిఆర్ (వన్ టైమ్ రిజిస్ట్రేషన్) గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో, విద్యార్థులు తమ సర్టిఫికెట్లు ఇవ్వాలని కాలేజీకి వెళ్లి పలుమార్లు అడిగినప్పటికీ, కాలేజీ సిబ్బంది సర్టిఫికెట్లు లేవు, ఏమి లేవు అని చెప్పి నిర్లక్ష్యంగా స్పందిస్తున్నారని విద్యార్థులు చెబుతున్నారు. అంతేకాకుండా "ఏమి చేసుకుంటారో చేసుకోండి" అని దురుసుగా మాట్లాడుతున్నారని కూడా వారు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితుల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్న వారు, ఈ అంశంపై సంబంధిత విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థి నాయకులు వెంటనే జోక్యం చేసుకుని కాలేజీ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే విద్యార్థులకు వెంటనే వారి సర్టిఫికెట్లు అందజేసి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొనాయపల్లిలో డంపింగ్ యార్డు అభివృద్ధి పనులకు శ్రీకారం
## గ్రామ అభివృద్ధి దిశగా కొనాయపల్లి మరో అడుగు




కేశంపేట,నేటి శుభోదయ: రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండల పరిధిలోని కొనాయపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు టైప్--2 కన్వర్షన్ పనులను గ్రామ సర్పంచ్ సొప్పరి ధనలక్ష్మి రామకృష్ణ కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. గ్రామాన్ని శుభ్రంగా, పచ్చగా ఉంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పచ్చదనం--పరిశుభ్రత కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. గ్రామ ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కాపాడాలని సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి పరిశుభ్రత చాలా ముఖ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎంపీవో కిష్టయ్య గ్రామస్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హనుమంత్ నాయక్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థి నితిన్ కు అభినందనలు



ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం అన్నవరం ప్రాథమిక పాఠశాల లో 2 వ తరగతి చదువుతున్న నితిన్ ప్రపంచం లోని దేశాలు వాటి రాజధానులు, భారతదేశం లోని రాష్ట్రాలు వాటి రాజధానులు, తెలంగాణ రాష్ట్రంలో నీ జిల్లాల పేర్లు కంఠస్థం గా చెప్పి ఆశ్చర్య పరిచాడు. నితిన్ తల్లి శిల్ప ఎంతో ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ ఇచ్చారు.7 సంవత్సరాల వయసులో ఇంత ప్రతిభ కలిగి ఉండడాన్ని గుర్తించిన మండల విద్యాశాఖాధికారి అబ్రహం, గ్రామ సర్పంచ్ నాగరాజు, ఉపాధ్యాయులు అచ్యుత్, బాలయేసు, గ్రామస్తులు నరేష్ నితిన్ ను అభినందించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# క్రమశిక్షణ,విద్యతోనే సమాజ ప్రగతి
## - తహశీల్దార్ శేషగిరిరావు



ఏన్కూర్, నేటి శుభోదయ ::: క్రమశిక్షణ, విద్య తోనే సమాజ ప్రగతి సాధ్యం అని, అందుకై విద్యార్థులు కృషిచేయాలని ఏన్కూర్ తహశీల్దార్ శేషగిరిరావు విద్యార్థులను కోరారు. మంగళవారం మండలపరిధిలోని బురదరాఘవాపురం ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ప్రధానోపాధ్యాయులు పి. నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహశీల్దార్ శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పదవతరగతిలో ప్రతిభ చూపి, మంచి ఫలితాలు సాధించటం ద్వారా పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తీసుకొని రావాలని ప్రధానోపాధ్యాయులు పినాగిరెడ్డి విద్యార్థులను కోరారు.పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పదవతరగతి విద్యార్థులకు సమకూర్చిన పరీక్షాసామాగ్రిని విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాగబోయిన రాణి, ఉపసర్పంచ్ వెంకటనారాయణ, ఏఏయంసి చైర్మన్ హేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






ఖమ్మం, నేటి శుభోదయ ::: త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ ప్రతినిధులతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అలారం, ఫైర్ సేఫ్టీ పరికరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు. ఎన్నికల సామాగ్రి భద్రత అత్యంత ముఖ్యమని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఏ ఇ లలిత, ఎన్నికల డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ఎం. కిషోర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# గిర్గెట్‌పల్లి - అలంపల్లి (రైల్వే గేటు,,)గ్రామాల రైతుల రాకపోకలకు అడ్డంకి...
## రహదారి సమస్యపై కలెక్టర్‌కు వినతి

నేటి శుభోదయ వికారాబాద్ 10మార్చి : వికారాబాద్ సమీపంలోని గిర్గెట్‌పల్లి -- అలంపల్లి గ్రామాలకు వెళ్లే రైల్వే గేట్ రహదారిని అడ్డుకుంటున్న విషయంపై జిల్లా కలెక్టర్‌కు గిర్గెట్‌పల్లి, అలంపల్లి గ్రామాలకు చెందిన రైతులు మరియు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. గ్రామాల నుంచి వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు, అలాగే ప్రజల రాకపోకలకు ఉపయోగపడుతున్న ఈ పురాతన రహదారిని గత దాదాపు 100 సంవత్సరాలుగా గ్రామస్తులు వినియోగిస్తున్నారని తెలిపారు. ఇదే మార్గం వికారాబాద్‌లో ఉన్న పాత చక్కెర కర్మాగారానికి వెళ్లేందుకు కూడా చాలా కాలంగా ఉపయోగంలో ఉందని పేర్కొన్నారు. ఈ రహదారిని అప్పటి ప్రభుత్వం "పనికి ఆహారం" పథకం కింద మరమ్మతులు చేసి అభివృద్ధి చేసిందని, 1994--96 కాలంలో టిడిపి ప్రభుత్వంలో మెటల్ రోడ్డుగా నిర్మించడంతో పాటు డ్యామ్ కూడా నిర్మించారని గ్రామస్తులు తెలిపారు. ఆ సమయంలో సుమారు 50 గ్రామాల రైతులు చెరుకు పంటను ఈ రహదారి ద్వారానే షుగర్ ఫ్యాక్టరీకి తరలించేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం కూడా గిర్గెట్‌పల్లి, అలంపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 200 మంది రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గంగా ఉపయోగిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఒక మాజీ కౌన్సిలర్ కుమారుడు ఈ రహదారిపై ప్రజలు వెళ్లకుండా అడ్డుకుంటూ గ్రామస్తులను నిలిపివేసి ఇబ్బందులకు


Date: 06-03-2026
...strict Collector, ...ad District.
Sub:- Smt.Kousar Jahan Begum and her family members obstructing the Peo... to use the Road which leads to Vikarabad Railway Gate (Girgetpally) wh... was laid morethan 100 years request Regarding :-
...e the people of Girgetpally, Alampally Villagers, farmers and other citi... to consider our application and make necessary action against the Ko... gum and her family members who are obstructing use the road whic... the Government.
It is submitted that the Road was laid morethan 100 years to use... Girgetpally and Alampally Villagers and also the said Road leads to S... which was very old one in Vikarabad. The said road was repaired in foo... ramme under the Government and the then constructed the said Road, ... n Government payment was made to the contractor after repaired the r...
...ther it is submitted that the People of Alampally and Girgetpally Villa... he said road to go their fields and also other citizens including neighbo... ore than 100 years. Even as per the easement right the Villagers are ha... the said Road which is belongs to the Government. As per the road mi... Is it is very clear that the said road is leads to PWD Road to Girget... ry, to that affect the Villagers filing the Road Mileage detailed sheet. ...id persons making nuisance against the persons who are going on the ... proached the Police they informed that it is a civil nature case, you app... r, as such we are filing the present application before your authoriti... sary action.
It is submitted that 100 years back the Original Owners are gave their land to lay ... ad from PWD Road to Sugar Factory and other villagers. Even the Kousar Jahan ... n executed a Agreement of Sale in favour of D. Prabhakar Reddy and others on ... 2014, in that Agreement of Sale they themselves mentioned that the Road leads ... D Road to Sugar Factory toward Southern side of their land. Now without having ... ight the above said persons are obstructing the people to go their agricultural fields ... Villagers.
It is submitted that in the year 1977, who are the owners of the Sugar ... ory lands they have executed an sale deed in favour of Sugar Factory owners in ... it is clearly mentioned it is clearly mentioned that the road is there from PWD ... d which leads to Vikarabad to Sadasivapet to Sugar Factory Girgetpally in between ... r Factory and PWD Road there is Railway Gate which was existing from ... memorial time.
Hence I request your authority to take necessary action against the above ... l persons, restraining them from interfering on the Road which leads to PWD Road ... Sugar Factory which belongs to the Government, failing which the farmers and ... lagers are put to inconveniences to reach their destinations.
Hence this Applications .
Villagers of Girgetpally
Copy to Superintend of Police Vikarabad District.
Copy to Tahsildar, Vikarabad Mandal.
Vikarabad District.

గురిచేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల రైతులు వ్యవసాయ పనులకు వెళ్లడంలో మరియు ప్రజలు రోజువారీ రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ రహదారి పీడబ్ల్యూడీ రోడ్డుకు అనుసంధానంగా గిర్గెట్‌పల్లి చక్కెర కర్మాగారానికి వెళ్లే మార్గంగా రికార్డుల్లో కూడా ఉన్నట్లు రోడ్డు మైలేజ్ వివరాలు తెలియజేస్తున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. అదేవిధంగా 100 సంవత్సరాలకు పైగా ప్రజలు నిరంతరం ఉపయోగిస్తున్నందున ఈ రహదారిపై గ్రామస్తులకు హక్కు కూడా ఉందని వారు తెలిపారు. ఈ విషయంపై పోలీసులను సంప్రదించగా ఇది సివిల్ అంశమని, జిల్లా కలెక్టర్‌ను సంప్రదించాలని సూచించారని చెప్పారు. అందువల్ల జిల్లా కలెక్టర్ ఈ సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులతో విచారణ జరిపించి గ్రామస్తులు, రైతులు ఎలాంటి అడ్డంకులు లేకుండా రహదారిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని గిర్గెట్‌పల్లి, అలంపల్లి గ్రామాల ప్రజలు కోరారు. ప్రస్తుతం ఈ రహదారికి ప్రభుత్వం నుండి బీటీ రోడ్డు మరియు స్లాబ్ కల్వర్ట్ పనులకు అనుమతులు కూడా మంజూరు అయ్యి పనులు కొనసాగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# యుద్ధం,అమెరికా ట్రేడ్ డీల్ తో రైతులకు భారీ నష్టం
## మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి
## రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: అమెరికా యుద్ధం, ట్రేడ్ డీల్ తో మన దేశ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని భారత ప్రభుత్వం అమెరికా తో కుదిరించుకున్న వ్యాపార ఒప్పందం నుంచి వైదొలగాలని యుద్ధాన్ని వ్యతిరేకించాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం వైరా మండలం గోల్లెన్ పాడు లో సంయుక్త కిసాన్ మొర్చ (ఎస్ కె యం ) దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాల్లో భాగంగా రైతులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యుద్ధం లోను, వాణిజ్య ఒప్పందాలలో జూనియర్ భాగస్వామ్యం వహిస్తూ దేశ రైతాంగానికి తీవ్రంగా నష్టం చేస్తుంది అన్నారు. ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాల్లో పైగా రబీ సీజన్లో మొక్కజొన్న సాగు అయింది అని బహిరంగ మార్కెట్లో వ్యాపారులు క్వింటాకు 1600 1700 కు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు 2400 రూపాయలు రైతులకు అందే విధంగా యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో మార్కెట్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు కోణెతన కోటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, అమరనేని వెంకటేశ్వరరావు,కోణెతన ధర్మారావు, చంద్ర నాగేశ్వరరావు, రేమల్ల నారాయణ రేణుక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా, పిఎం- కుసుమ్, ప్రధానమంత్రి కిసాన్ ఉర్జా ఉత్తం అభయాన్ పథకం కింద తొలి 2.0 మెగావాట్ సోలార్ ప్లాంట్ ప్రారంభం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రధానమంత్రి కుసుమ్ పథకం కింద ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామ పరిధిలో రైతు బీరవల్లి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన 2.0 మెగావాట్ సామర్థ్యం గల సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని, ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ ఇంజ నీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి విజయవంతంగా గ్రిడ్‌కు అనుసంధానం చేసి ప్రారంభించడం జరిగింది. జిల్లాలో ఈ పథకం కింద ఏర్పాటు చేసి గ్రిడ్‌కు అనుసంధానం చేసిన మొట్టమొదటి సోలార్ ప్లాంట్ ఇదే కావడం విశేషం. జిల్లాలో 43 మంది రైతులు 70 మెగా వాట్స్ కు ఉత్తర విద్యుత్తు పంపిణీ సంస్థ వారితో కొనుగోలు ఒప్పందం చేసుకోగా మిగతావి నిర్మాణంలో ఉన్నవి. ఈ సౌర విద్యుత్ ప్లాంట్ ద్వారా పర్యావరణానికి హాని లేకుండా స్వచ్ఛమైన విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేయడం ద్వారా రైతుకు 25 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం లభించనుంది. అదేవిధంగా పునరుత్పాదక శక్తి వినియోగం పెరగడం ద్వారా కార్బన్ ఉద్గారాలు తగ్గి పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పిఎం కుసుమ్ పథకం రైతులకు అదనపు ఆదాయం కల్పించే ఉత్తమ అవకాశం అని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా రైతులు తమ భూములను వినియోగించి సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి ఆర్థికంగా లాభపడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బీరవల్లి శ్రీనివాసరావు తో పాటు ఎన్ పిడిసిఎల్ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, టిజిఆర్ ఈడిసిఓ డిఎం పోలిశెట్టి అజయ్ కుమార్, డిఈ సిహెచ్ నాగేశ్వరరావు, భద్రుపవార్, ఏడిఈ లు, ఏఈలు, గ్రామ సర్పంచులు నరేందర్ రెడ్డి, గండు చంద్రయ్య, గూడూరు ఉపేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ ఓరా వెంకటేశ్వర్లు, ఎస్ బిఐ బ్యాంక్ మేనేజర్, ఈపిసి కాంట్రాక్టర్ పునర్వి ఎనర్జీస్ ప్రతినిధులు, టిజిఆర్ ఈడిసిఓ ఫీల్డ్ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా ప్రారంభం కావడం ద్వారా జిల్లాలో మరిన్ని రైతులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు వైపు ముందుకు రావాలని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలకు అభినందనలు
## ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: విద్యారంగంలో విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత అందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని నేరడ ప్రధానో పాధ్యాయులు రాయల శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నేరడ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ విద్యారంగంలో చేస్తున్న సేవలు ఆదర్శంగా ఉన్నాయని, జిల్లాలో ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు నిరంతరం చేయూత అందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ఈ సందర్భముగా పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షా సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామనరసింహారావు, భాగ్య, రామరాజు, లక్ష్మయ్య, లక్ష్మినరసింహారావు, చంద్రశేఖర్ నాగమణి, కిరణ్ కుమార్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అంకితభావానికి మారుపేరు జర్నలిస్ట్ సూర్యనారాయణ
## విజ్ఞాన్ లో ఘనంగా జన్మదిన వేడుకలు



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ఇల్లందులో నాలుగు దశాబ్దాల క్రితం పత్రికారంగంలో అడుగుపెట్టి, వివిధ పత్రికల్లో పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ అంకితభావానికి మారుపేరని విజ్ఞాన్ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారీ పేర్కొన్నారు. సోమవారం ఆయన జన్మదిన వేడుకలు తమ విద్యాలయం లో నిర్వహించిన సందర్భంగా జరిగిన సన్మానసభ కు అధ్యక్షత వహిస్తూ ఎంతో పేద కుటుంబంలో జన్మించిన సూర్యనారాయణ బాగా కష్టపడి చదివి అత్యున్నత ప్రతిభ తో ఉన్నత విద్యనభ్యసించారని తెలిపారు. పాత్రికేయవృత్తి లో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ సమర్థవంతంగా పనిచేసి ఎన్నో సంవత్సరాలపాటు సమాజానికి సేవ చేసి ప్రజల ఆదరణ పొందారని ప్రశంసించారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందని ఆ రోజుల్లో పాత్రికేయ వృత్తిని చేపట్టి విశేషంగా కృషి చేసి ప్రజాసమస్యల పరిష్కారానికి ఎన్నో వార్తలు, వ్యాసాలు రాసిన సూర్యనారాయణ అభినందనీయుడని అన్నారు. విలువలతో కూడిన పాత్రికేయం, నిరంతరపఠనం, ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేయటం, ఆంగ్ల భాషలో విశేష ప్రతిభ, నిరాడంబర జీవితం ఆయనను ఉన్నత వ్యక్తిత్వసంపన్నుడిగా, అజాతశత్రువుగా , ఆదర్శప్రాయునిగా తీర్చిదిద్దాయని పేర్కొంటూ అలాంటి వ్యక్తి తన మిత్రుడైనందున గర్వంగా ఉందని , ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, సమాజానికి ఇంకనూ సేవలు అందించాలని ఆశిస్తూ ఘనంగా సన్మానించారు. తనకు జరిగిన సన్మానానికి సమాధానం ఇస్తూ ఇది పాత్రికేయ వృత్తికి దక్కిన గౌరవంగా భావిస్తానని సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ పేర్కొన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన విజ్ఞాన్ విద్యాసంస్థ యాజమాన్యానికి ధన్యవాదములు తెల్పుతూ కాలం ఒక జీవనదీ ప్రవాహం లాంటిదని, దాని విలువను గుర్తించి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు . అనంతరం ఆయన తన జన్మదిన సందర్భంగా పిల్లలకు నోట్ బుక్స్, కలములు పంపిణీ చేశారు.

# లింగ సమానత్వానికి పాటుబడిన సామాజిక విప్లవకారిని సావిత్రిబాయి పూలే
## - పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి)




ఖమ్మం, నేటి శుభోదయ ::: సావిత్రిబాయి పూలే 129 వ వర్థంతిని పురస్కరించుకొని పి ఆర్ పి ఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించనైనది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైవి మాట్లాడుతూ అవమానాలను దిక్కరించి అణగారిన ఆడపిల్లలకు అక్షరాలు నేర్పించిన భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక ఉద్యమకారిని, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సంఘసంస్కర్త, రచయిత్రి, స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసిన దారిదీపం , బాలికల జీవితంలో విజ్ఞానంతో వెలుగులు నింపిన జ్ఞానజ్యోతి అని ఆమె చేసిన సేవలను కొనియాడారు. కరుడుగట్టిన అప్పటి సమాజ కబంధహస్తాల నుంచి స్త్రీ జాతి విముక్తి కల్పించిన మహాసంకల్పి మాతృమూర్తి, స్త్రీ బయటకు వెళ్లాలంటే పరదా వేసుకోవాలని శాసించిన సమాజాన్ని చీల్చి సమస్త భారత మహిళా లోకానికి స్వేచ్ఛ , స్వాతంత్రయాలు ప్రసాదించిన మానవి సావిత్రిబాయి. వేల సంవత్సరాలుగా భారత స్త్రీకి విద్య అందుబాటులో లేదు. ఆ విద్య విజ్ఞానజ్యోతిని స్త్రీ జాతికి ప్రసాదించిన సాహసనారి, అప్పటి కట్టుబాట్ల చెర నుండి విడిపించి భారత స్త్రీ జాతికి విముక్తి అందించింది సావిత్రిబాయి. భారత స్త్రీ జాతికి తొలిగా అక్షరాభ్యాసం చేసింది. బతుకు పోరులో విద్య అవసరాన్ని విడమర్చి చెప్పింది. మహిళలు విద్యావంతురాలు అయితే జాతీయ మహోన్నతికి ఎదుగుతుందని, లోకానికి చాటి చెప్పిన భారత తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే. కుల వ్యతిరేక ఉద్యమంలోనూ స్త్రీ హక్కుల పోరాటంలోనూ సావిత్రిబాయి నిర్వహించిన పాత్ర సాటిలేనిది. స్త్రీలు అణగారిన కులాలు చేసే ప్రతిఘటన పోరాటానికి ఆమె గొప్ప ప్రోత్సాహాన్ని అందించింది. భారతదేశంలో మొట్టమొదటి మహిళా పాఠశాల స్థాపించి మహిళా సంఘాలు కూడా నెలకొల్పింది సావిత్రి భాయి పూలే అని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్. దామోదర్ రెడ్డి, కొత్త శ్రీనివాసరావు, చల్లా శ్రీనివాసరావు, ఎం సీతారామయ్య, ఏం దామోదర్ రెడ్డి, బి కోటేశ్వరరావు, జి వీరయ్య, ఎన్ చలమయ్య, కే. నాగేశ్వరరావు, తోటకూర వెంకటేశ్వరరావు, విజయ్, రామనాథం, గొడవర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి




ముదిగొండ, నేటి శుభోదయ ::: విద్యార్థులు క్రమశిక్షణ తో ఉన్నత స్థాయికి ఎదగాలని,పాఠశాలకు గ్రామానికి మంచిపేరు తేవాలని సర్పంచ్ మల్లెల రామారావు, ప్రధానోపాధ్యాయులు యం. పద్మావతి విద్యార్థులను కోరారు. మంగళవారం గంధసిరి ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు యం పద్మావతి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షా సామాగ్రిని సర్పంచ్ మల్లెల రామారావు అందజేశారు. పరీక్షా సామాగ్రిని అందజేసిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు బాగున్నాయని ప్రధానోపాధ్యాయులు యం. పద్మావతి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మట్టా సీతారామిరెడ్డి, ఉపాధ్యాయులు ఇందిరాసుందరి, భాస్కరరావు, శ్రీను, నర్సయ్య, ఆదాం, మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



## కోమట్లగూడెం లో మనుశ్రీ కి రూ.10,016 పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్‌డ్ డిపాజిట్

### కీ,శే లు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, చింతకాని మండలం కోమట్ల గూడెం గ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి జాతర సందర్భంగా నిర్వహించిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు.ఈ సందర్భంగా అమరజీవి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ కోమట్లగూడెం వైయస్సార్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కన్సొలేషన్ బహుమతి ఇవ్వడం జరిగింది. కనతాల రాంబాబు -- సరిత దంపతుల కుమార్తె మను శ్రీ కు రూ.10,016 కన్సొలేషన్ బహుమతిగా అందజేశారు. అంతే కాకుండా చిన్నారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆ మొత్తం మొత్తాన్ని మంగళవారం గ్రామంలోని పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం జరిగింది. చిన్నారి విద్యాభివృద్ధికి ఉపయోగపడేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైయస్సార్ యూత్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మను శ్రీ తల్లిదండ్రులు వైఎస్ఆర్ యూత్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన గ్రామ పెద్దలు, యువకులు,నిర్వాహకులు, గ్రామ ప్రజలందరికీ వైయస్సార్ యూత్ తరఫున పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సామాజిక సేవకు, చిన్నారుల ప్రోత్సాహానికి మంచి ఉదాహరణగా నిలిచింది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల్లో యువత పాల్గొనాలని నేటి బాలలే రేపటి పౌరులుగా కీర్తించబడాలంటే స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయ సహకారాలు అందించాలని గ్రామ పెద్దలు ప్రజలు యువతి యువకులు కోరారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్ : ప్రధానోపాధ్యాయులు శైలేంద్ర




ముదిగొండ, నేటి శుభోదయ ::: విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధించగలుగుతారని, అందుకై విద్యార్థులు క్రమశిక్షణ తో తగిన కృషిచేయాలని ప్రధానోపాధ్యాయులు శైలేంద్ర విద్యార్థులను కోరారు. మంగళవారం మండల పరిధిలోని చిరుమర్రి ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు హెచ్ శైలేంద్ర మాట్లాడుతూ క్రమశిక్షణ, కృషి, సమయపాలన ద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, అందుకై విద్యార్థులు కృషిచేయాలనికోరారు. పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పరీక్షా సామాగ్రిని సమకూర్చారని, సామాగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు శైలేంద్ర కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డిశోభారాణి, మాధవి, నాజర్, దేవయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## 50 వసంతాల వివాహ మహోత్సవ వేడుక




నేటి శుభోదయ వికారాబాద్ 10 మార్చి : విద్యావేత్త మరియు మాజీ వీర శైవ లింగాయత్ ఉపాధ్యక్షుడు (గంగవరం) గుండా మల్లికార్జున్ మరియు శారద దంపతులు తమ వివాహ జీవితంలో 50 వసంతాలను పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీశైలం క్షేత్రంలో వారి కుటుంబ సభ్యులు సంతోషభరితంగా స్వర్ణ వివాహ మహోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ పవిత్ర వేడుకను వారి కుమార్తెలు సరితా-- కమలాకర్, రాధికా--ఆనంద్ అలాగే కుమారుడు సంపత్ రావు మరియు కోడలు శిరీషలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో దంపతులకు ఆశీర్వాదాలు అందిస్తూ ఈ వేడుకను ఆనందోత్సాహాలతో జరిపారు. శ్రీశైలం పుణ్యక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమం కుటుంబ సభ్యులకు ఆనందాన్ని కలిగించడమే కాకుండా దంపతుల దాంపత్య జీవితం సుదీర్ఘంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని అందరూ కోరుకున్నారు.




## ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక పై కార్యాచరణ

### - మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" పేరిట తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం చాలా ముఖ్యమని ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. ఖమ్మం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో నిర్వహించిన రెండు వారల స్కిల్స్ డెవలప్‌మెంట్ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు శిక్షణ అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం విద్య మాత్రమే కాకుండా నైపుణ్యాలు కూడా ఎంతో అవసరమని చెప్పారు. స్కిల్స్ డెవలప్‌మెంట్ కోర్సుల ద్వారా యువత తమ ప్రతిభను పెంపొందించుకొని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిద్ధం కావచ్చని తెలిపారు. ఖమ్మం ప్రాంతంలోని స్థానిక పరిశ్రమలతో సమన్వయం చేస్తూ ఈ శిక్షణ పూర్తి చేసిన యువతకు ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మేయర్ పేర్కొన్నారు. యువత మంచి ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు సమాజ అభివృద్ధికి కూడా తోడ్పడాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం యువత భవిష్యత్తు దృష్ట్యా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మేయర్ పునుకొల్లు నీరజ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అనుజ్ ఖండల్వాల్, గోపాల్ రావు, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మాధవి,శివయ్య,చింతల ఉపేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో మహిళా దినోత్సవం కార్యక్రమం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని కన్యకా పరమేశ్వరి ఆలయం ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కుటుంబాన్ని సంతోషంగా ముందుకు తీసుకెళ్లడంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. కుటుంబం బాగుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని, సమాజం అభివృద్ధి చెందితే రాష్ట్రం ముందుకు సాగుతుందని అన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు వివిధ రంగాల్లో కష్టపడి పనిచేస్తూ విజయాలను సాధిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, కృష్ణవేణి బృందం, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి జ్యోతి మాత సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని ఘనంగా నిర్వహణ

### సత్య శోధక్ పాఠశాల యాజమాన్యం.




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ) మార్చి 10.: సామాజిక సంస్కరణలకు వెలుగునిచ్చిన మార్గదర్శి, మహిళల విద్యకు మార్గం చూపి సమాజంలో సమానత్వం కోసం పోరడిన సావిత్రిబాయి పూలే ఆలోచనలు స్ఫూర్తిదాయకమని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురలు, ప్రముఖ సంఘ సంస్కర్త, రచయిత్రి. క్రాంతి జ్యోతి మాత సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం సత్యశోధక్ పాఠశాలలో ఆమె చిత్రపటనికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్య విస్తరణకు జీవితాంతం కృషి చేసిన మహనీయురాలు మహిళలు, అణగారిన వర్గాలు విద్య ద్వార అభివృద్ధి సాధించాలని ఆమె చేసిన ప్రయత్నాలు సమాజంలో చైతన్యాన్ని కలిగించాయని తెలిపారు. నిమ్న వర్గల అభ్యున్నతికి, కులమత భేదాలకు అతీతంగా సమాజన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి ఆధునిక విద్య ద్వారనే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిన ఆదర్శమూర్తి మాత సావిత్రిబాయి పూలే అని అన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, మహిళల సకల హక్కుల కోసం పోరటం చేయటం తమ సామాజిక బాధ్యతగా నూతన వ్యవస్థ కోసం, ప్రాణల్ని సైతం పణంగా పెట్టి ఆ దంపతుల సమస్తపోరటం స్ఫూర్తిదయకమని అన్నారు. సమాజంలో వివక్షలకు తావులేని సమానత్వ భావన పెంపొందాలని, సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఆమె స్ఫూర్తితో విద్యా అభివృద్ధి, మహిళ సాధికారత సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి



పెద్దపల్లి(ముత్తారం):నేటి శుభోదయ-10: సావిత్రి బాయి పూలే 129 వ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండిసతీష్,బీసీ జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ కోమటిపల్లి రాజేందర్ లు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే మహిళ విద్యకు తొలి దీపం వెలిగించిన మహనీయురాలని,మహిళలు, దళితులు,వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు.సమాజంలో ఉన్న కుల వివక్ష,బాల్య వివాహాలు,మహిళలపై జరిగే అన్యాయాలపై పోరాడారని,పూణే లో తొలి బాలికల పాఠశాల ఏర్పాటు చేసిన మహనీయురాలు అని కొనియాడారు.వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆడెపు సుధాకర్,కోమటిపెల్లి సదానందం,మిట్టపల్లి శ్రీనివాస్,కొండి దిలీప్,ధనుంజయ్, మాదాసు కృష్ణ, శ్రీధర్, కోండి అభిలాష్,తరుణ్,రూపేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తాం .

### టి ఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు.



ఏన్కూర్ , (ఎమ్మెస్ గోపాలరావు,నేటి శుభోదయ ప్రతినిధి) :: మండల విద్యాశాఖ కార్యాలయాల్లో పనిచేస్తున్న కేజీబీవీ, యుఆర్ఎస్ బోధన, బోధ నేతల సిబ్బంది, సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై పోరాటం ఉధృతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా దశలవారి పోరాట కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్, ఎం.పుల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం నాడు మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండల విద్యా వనరుల కేంద్రం యందు నల్ల బ్యాడ్జీల తో నిరసన ప్రదర్శనలు చేపట్టారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ..... కేజీబీవీ, యుఆర్ఎస్ లో పనిచేసే ఉపాధ్యాయుల, సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు దీర్ఘకాలంగా (రెండు దశాబ్దాలుగా) అపరిష్కృతంగా ఉన్నాయని,సమ్మె విరమణ సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ



అమలుకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ లో పది,ఇంటర్మీడియట్ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల వేతనాలు మాత్రం అతి తక్కువగా ఉండటంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. కేజీబీవీ లలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు బేసిక్ పే అమలు, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని, ఎస్ఓలను ప్రిన్సిపాల్స్ గా, పీజీ సిఆర్టిలనూ జెఎల్ లుగా,ఇతరులను ఎస్ఏలుగా పరిగణించి మూల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ దశల వారి పోరాటంలో భాగంగా ఈనెల 16న జిల్లా కేంద్రాల్లో పోరాట కార్యక్రమం నిర్వహిస్తామని,20న ఛలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి. లక్ష్మా,గిరి, శివాజీ, స్వరూప, తులసి, కవిత, అపర్ణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



మల్కాజిగిరి, మార్చి 10:**(నేటి శుభోదయ):** మహిళల అభ్యున్నతికి విశేష కృషి చేసిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ అన్నారు. మంగళవారం గౌతమ్ నగర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సావిత్రిబాయి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల విద్య కోసం జీవితాంతం పోరాడిన చైతన్యవంతురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను తొలగించేందుకు ఆమె చేసిన సామాజిక ఉద్యమం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు ఆమె చూపిన మార్గం తరతరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సిద్ధిరాములు, బైరు అనిల్, నాగేష్ గౌడ్, కావాలి శ్రీనివాస్, చిట్టిబాబు, శంకర్, హబీబ్, సూర్యప్రకాశ్, భాను, సుధాకర్, వాసుదేవరావు, వెంకట్, భరత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో తెలుగు-ఇంగ్లీషు విస్తృతోపన్యాసాలు




నేరెడ్ మెట్, మార్చి 10:**(నేటి శుభోదయ):** మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల విద్యా ప్రగతిని దృష్టిలో ఉంచుకుని తెలుగు, ఇంగ్లీషు విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక విస్తృతోపన్యాసాలు నిర్వహించారు. మంగళవారం మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల అధ్యయన నైపుణ్యాలను పెంపొందించే ఉద్దేశంతో తెలుగు, ఇంగ్లీషు విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక విస్తృతోపన్యాసాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డా. బండి రాజు తెలిపారు. ఇలాంటి విద్యాపరమైన కార్యక్రమాలు తరచుగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ పి. వెంకట లక్ష్మి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే విధంగా ఇంగ్లీషు గ్రామర్ అంశాలను సరళంగా వివరించారు. వాక్య నిర్మాణం, కాలాలు (టెన్సెస్), వ్యాకరణ నియమాలను ఉదాహరణలతో వివరించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఇంగ్లీషు విభాగాధిపతి డా. బ్రిజేశ్ మాట్లాడుతూ ఆంగ్ల భాషలో పట్టు సాధించడానికి వ్యాకరణంపై స్పష్టమైన అవగాహన అవసరమని, నిరంతర సాధనతో పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు. అలాగే హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు డా. జి. వెంకట లక్ష్మి డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పోతన భాగవతం నుంచి 'ప్రహ్లాద చరిత్ర'ను సవివరంగా వివరించారు. ప్రహ్లాదుని భక్తి, ధైర్యం, ధర్మనిష్ఠ వంటి విలువలను ఉదాహరణలతో వివరిస్తూ సాహిత్యం మనుషుల్లో నైతిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తెలుగు విభాగాధిపతి పి. శైలజ మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు సాహిత్యంలో ఉన్న విలువలను గ్రహించి వాటిని జీవితంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్. రాజేశ్ కుమార్, డా. బి. శోభన్ బాబు, తులసి, శివరాణి, డా. లింగమూర్తి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై కఠిన చర్యలు ఇంటి చెత్త రోడ్లపై వేస్తే యజమానికి జరిమానా




మల్కాజిగిరి, మార్చి 10:**(నేటి శుభోదయ):** మల్కాజిగిరి నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని నగరపాలక సంస్థ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఇంటి చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే ఇంటి యజమానిపైనే జరిమానా విధించే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం మల్కాజిగిరి నగరపాలక సంస్థ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక తొంబై తొమ్మిది రోజుల కార్యాచరణలో భాగంగా నగర పరిధిలోని వార్డులలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఆనంద్‌బాగ్ చౌరస్తాలో చెత్త సేకరణ వాహనాల నడిపేవారితో ప్రత్యేకంగా సమావేశమై ప్రతి ఇంటి నుంచి చెత్తను తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. ఏ ప్రాంతంలోనైనా బహిరంగంగా చెత్త కనిపిస్తే సంబంధిత వాహన సిబ్బందే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఇంటి యజమాని తమ ఇంటిలో నివసించే కిరాయిదారులతో




మాట్లాడి చెత్తను చెత్త సేకరణ వాహనానికే ఇవ్వాలని సూచించాలని అధికారులకు ఆదేశించారు. కిరాయిదారులు చెత్తను రోడ్లపై వేస్తే ఇంటి యజమానికే జరిమానా విధించే విధానాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి చెత్తను ఎక్కడ వేయాలో తెలియక రాత్రివేళల్లో బహిరంగ ప్రదేశాల్లో వేయడం వల్ల నగరం అపరిశుభ్రంగా మారుతున్నదని పేర్కొన్నారు. చెత్త సేకరణ వాహన సిబ్బంది ప్రతిరోజూ ఇళ్ల వద్ద ఉన్న పనికిరాని వస్తువులను కూడా అడిగి సేకరించాలని సూచించారు. అవసరమైన చోట కాలనీ సంక్షేమ సంఘాల సహకారంతో చెత్త తొలగింపు చర్యలు చేపట్టాలని చెప్పారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం సహించబోమని, ప్రజలు ఆన్‌లైన్ ద్వారా ఇచ్చే ఫిర్యాదులను గంటలోపే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. మల్కాజిగిరి, మౌలాలి ప్రాంతాల్లో రహదారులపై విద్యుత్ స్తంభాలు, ఇతర సామగ్రి విచ్చలవిడిగా పడివుండడం వల్ల వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని గమనించి వాటిని నిర్ణీత ప్రదేశాల్లోనే భద్రపరచాలని సూచించారు. ప్రతి వలయంలో పచ్చ చెత్త తొలగింపుకు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మల్కాజిగిరి కాలనీలలో మురుగు కాలువల శుభ్రపరిచిన తర్వాత మట్టికుప్పలు ఎక్కువగా కనిపిస్తున్నాయని, వాటిని వెంటనే తొలగించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సహాయ కమిషనర్ రఘు ప్రసాద్, ఉప కమిషనర్ జకియా సుల్తానా, ఘన చెత్త నిర్వహణ విభాగ ఇంజినీరు మహేశ్వర్, పర్యవేక్షకులు చింత శ్రీనివాస్, నర్సింగ్ రావు, గిరి, ఎల్లయ్య, చిట్టిబాబు, రాములు, అలీ నవాజ్, వసంత లక్ష్మీబాయి తదితరులు, చెత్త సేకరణ వాహన సిబ్బంది పాల్గొన్నారు.

## మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన

### - మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



నేరెడ్ మెట్, మార్చి 10:**(నేటి శుభోదయ):** మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి (ఐఏఎస్)ను మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి పనులపై వినతిపత్రం సమర్పించారు. మంగళవారం మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి (ఐఏఎస్)ను మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సంతోషిమా గుడి నుండి నల్ల పోచమ్మ గుడి వరకు (దీనదయాళ్ నగర్ రహదారి) సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.134 లక్షల బడ్జెట్‌తో ప్రతిపాదనను సమర్పించారు. ఈ ప్రతిపాదనకు గతంలో జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ (ఐఏఎస్) ఆమోదం తెలిపినట్టు పేర్కొన్నారు. అలాగే సూర్యనగర్ నాలాను ఎస్ఎన్‌డీపీ పథకం కింద అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, బండచెరువులో గుర్రపు డెక్కను తొలగించి దోమల బెడదను తగ్గించేందుకు సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదనలు అందజేశారు. ఈ ప్రతిపాదనలపై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గడప నర్సింగ్ రావు, మంగేష్ కుమార్, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

## పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



నేరెడ్ మెట్, మార్చి 10:**(నేటి శుభోదయ):** మౌలాలి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ఎంఎస్ఎస్ఓ (మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో పెన్నులు, పెన్సిళ్లు, ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు.మంగళవారం మౌలాలి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన పెన్నులు, పెన్సిళ్లు, ఎగ్జామ్ ప్యాడ్లను ఎంఎస్ఎస్ఓ (మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్) తరఫున పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సూచనల మేరకు మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశలను నెరవేర్చాలని సూచించారు. స్టేషనరీ అందించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీనివాస్, సీనియర్ నాయకులు జి. శ్రీనివాస్ యాదవ్, కపిల్, వినోద్ యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లావాదేవీలలో జాగ్రత్తలు అవసరం : ప్రసన్న కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: డిజిటల్ లావాదేవీలు చేసేటప్పుడు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖమ్మం రీజినల్ మేనేజర్ ప్రసన్న కుమార్ సూచించారు. మంగళవారం చర్చ్ రోడ్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న డిజిటల్ పేమెంట్స్ అవేర్‌నెస్ వీక్--2026 సందర్భంగా బ్యాంక్ ఖాతాదారులు, డ్వాక్రా మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎల్ డిఎం రవి మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులకు ఓటిపి లు లేదా బ్యాంక్ వివరాలు చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ప్రసన్న కుమార్, ఎల్ డి ఎం రవి, బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్ రెడ్డి, ఆపరేషన్స్ మేనేజర్ ప్రకాష్, ఎఫ్ ఐ మేనేజర్ భారతి, ఇతర బ్యాంకు సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు

### చీపురు పట్టి సిబ్బందితో కలిసి పని చేస్తున్న దమ్మపేట పంచాయతీ పాలకవర్గం



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-: ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం దమ్మపేట పంచాయతీ పాలకవర్గ సభ్యులు చెత్త గల ప్రదేశాలను పారిశుధ్య సిబ్బందితో కలిసి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ తేజరాణి పాల్గొని చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. మర్రి భక్తాంజనేయ స్వామి ఆలయం ప్రక్కన గల పంచాయతీ స్థలం, పశు వుల ఆసుపత్రి, వాసవి క్లబ్ ప్రక్కన గల ప్రదేశాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిన పాలక వర్గం సభ్యులు పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా చెత్త తొలగింపు, రోడ్ల శుభ్రత, డ్రైనేజీల క్లీనింగ్ మరియు ఇంటింటికీ



తడి/పొడి చెత్త వేరు చేయడం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, బత్తుల సాయి, రూప రాంబాబు, చాట్ల శ్రీను, ఉయ్యాల లక్ష్మీనారాయణ, సిబ్బంది విజయ్, సింగ్, గణేష్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నీరా కేఫే భవనానికి లీజు టెండర్లు

మేడ్చెల్ మల్కాజిగిరి, మార్చి 10:**(నేటి శుభోదయ):** హైదరాబాద్ నగరంలోని నెక్లెస్ రోడ్ వద్ద ఉన్న నీరా కేఫే భవనాన్ని లీజుకు ఇవ్వడానికి తెలంగాణ తాటి తాపర్లు సహకార ఆర్థిక సంస్థ టెండర్లు ఆహ్వానించినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి తెలిపారు.మంగళవారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో ఉన్న నీరా కేఫే భవనం (నీరా ప్రాసెసింగ్ యూనిట్, విందు భవనం, ఏడు వాణిజ్య దుకాణాలు)ను లీజుకు ఇవ్వడానికి తెలంగాణ తాటి తాపర్లు సహకార ఆర్థిక సంస్థ నిర్వహణాధికారి టెండర్లు ఆహ్వానించినట్లు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో గౌడ వృత్తికి చెందిన సంఘాలు, 2026 జనవరి 1 నాటికి ఎక్సైజ్ శాఖలో నమోదు అయి క్రియాశీలంగా ఉన్న సంఘాల నుంచి నిబంధనలు, షరతుల మేరకు టెండర్లు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఆసక్తి గల గౌడ వృత్తి సంఘాలు ఈ టెండర్ ప్రక్రియలో పాల్గొనవలసిందిగా కోరారు. ఆసక్తి గల సంఘాలు మార్చి 9 ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా బిడ్ దాఖలు చేసుకోవచ్చని తెలిపారు. బిడ్ సమర్పణకు చివరి తేదీ మార్చి 18 మధ్యాహ్నం 3 గంటల వరకు ఉండనుంది. సాంకేతిక బిడ్లు మార్చి 20 ఉదయం 10.30 గంటలకు, ఆర్థిక బిడ్లు అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు తెరవనున్నట్లు పేర్కొన్నారు. టెండర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు విధానం www.tgttcfc.com వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి తెలిపారు.

## పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



ఏన్కూర్ ప్రతినిధి,( నేటి శుభోదయ ఎమ్మెస్ గోపాలరావు):: ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూలపోచారం పాఠశాలలో మంగళవారం చంద్రు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చంద్రు కుమారులు బి.వీరన్న, బి.రవి ఆధ్వర్యంలో వారి నాన్న చంద్రు జ్ఞాపకార్థంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని వితరణగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేతులపై విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు మాట్లాడుతూ.... గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం సుమారు మూడు వందల మంది గిరిజన విద్యార్థులకు పది పరీక్ష సామగ్రి అందించటం చాలా అభినందనీయమని వారి సేవలను కొనియాడారు.అలాగే ఈసందర్భంగా బి.రవి మాట్లాడుతూ... మార్చి 14 నుండి జరిగే వార్షిక పరీక్షలకు ఎలాంటి భయం లేకుండా సన్నద్ధులు కావాలని, పరీక్షలు అంటే భయం వీడితేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. మంచి మార్కులతో విజయం సాధించి పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాలలో పనిచేస్తున్న బి. శారదాబాయి ఎస్జిటి విద్యార్థులకు వాటర్ బాటిల్లను వితరణగా అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డిఎస్. నాగేశ్వరరావు, డిప్యూటీ వార్డెన్ బి.రవి, బి.శోభన్, బి. సింగ్యా,వి.రమేష్, కె.శ్యామల, ఉషశ్రీ, బి.శారదాబాయి, ఎం. చంద్రరావు, పి.శ్రీనివాస్, హరియానాయక్, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో నీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - కౌన్సిలర్ యూసుఫ్ బాబా



శామీర్‌పేట, మార్చి 10**(నేటి శుభోదయ):** ప్రజలు తనపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు వార్డు ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని అలియాబాద్ మున్సిపాలిటీ 13వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ యూసుఫ్ బాబా తెలిపారు. వార్డులో ఎక్కడా తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజయ్ వాటర్ ఫ్రంట్ ఫేజ్--2 కాలనీలో తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్ యూసుఫ్ బాబా స్వంత ఖర్చులతో బోర్‌వెల్ త్రవ్వించారు. బోర్‌లో సుమారు నాలుగు ఇంచుల నీటి ప్రవాహం లభించిందని తెలిపారు. అనంతరం మంగళవారం బోర్‌వెల్‌కు మోటార్ అమర్చించి నీటి సరఫరా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. కాలనీ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడటం తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని యూసుఫ్ బాబా అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. వేణు (అధ్యక్షుడు), వానమయ్య (ప్రధాన కార్యదర్శి), భాస్కర్ రెడ్డి, వినయ్, ఎస్. శ్రీనివాస్, కృష్ణమాచార్యులు, జగదీశ్, వెంకట్ రెడ్డి, జి. వెంకటేష్, బి. రజని, బి. స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు. 10ఎస్ ఎమ్ పి టీ 1 స్థానికులతో కలిసి పవర్ బోర్వెల్ కు ఫిట్ చేసిన మోటర్ ను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ యూసుఫ్ బాబా తదితరులు





## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### - టీజీఏఎన్‌బీ ఇన్స్పెక్టర్ కే.శ్రీనివాస్,



వరంగల్ ప్రతినిధి : మార్చి 10 నేటి శుభోదయ: మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని, చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని టీజీఏఎన్‌బీ ఇన్స్పెక్టర్ కే.శ్రీనివాస్, మట్టవాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఎక్సైజ్ శాఖ సీఐ ప్రభాకర్ రెడ్డి లు అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం వరంగల్ నగరంలోని ఎల్‌బీ కాలేజీ ప్రాంగణంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ ఈగల్ ఫోర్స్ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీఏఎన్‌బీ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాస్, మట్టవాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఎస్సై శివకృష్ణ, ఎక్సైజ్ శాఖ సీఐ ప్రభాకర్ రెడ్డి,ఎస్సై రమేష్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, నేరాల నివారణ,యువత సామాజిక బాధ్యతలు మరియు చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండి, బాధ్యతగల పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్‌బీ కాలేజీ మరియు ఐటీఐ విద్యార్థులు కలిపి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్కంఠ భరితంగా బండలాగుడు పోటీలు

### బుస కొట్టిన బసవన్నలు
### దేవుని పడకల గ్రామంలో 20వ రాష్ట్రస్థాయి ఎద్దుల పందెం బండలాగుడు పోటీలు



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సర్పంచ్ కనుగుల అనిత మల్లేష్,నిర్వాహకులు కుమ్మరి శంకర్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో 20వ రాష్ట్రస్థాయి ఎద్దుల పందెం బండలాగుడు పోటీలు 1).మొదటి బహుమతి మార్గల చంద్ర ఓబుల్ రెడ్డి రూ. 1,1,0000రూ 2).రెండవ బహుమతి...కొండ రెడ్డి, రూ .90,000రూ 3) మూడవ బహుమతి.బాయకాటి బో డ్డెన్న రూ. 70,000 రూ 4). నాలుగవ బహుమతి....వెంకటేష్ రూ .50,000.రూ 5)ఐదవ బహుమతి....సత్యనారాయణ 30,000రూ 6)ఆరవ బహుమతి...జీ పి చౌదరి బుల్స్. 20,000రూ 7)ఏడవ బహుమతి...రోహన్ బాబ .10,000రూ పోటీలో విజేతలైన కాడెద్దుల యజమానులకు బహుమతులు అందజేసిన దాతలు. సందర్భంగా అనిత మల్లేష్ మాట్లాడుతూ ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రాంతీయ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని,ఇలాంటి సంప్రదాయ క్రీడలు గ్రామీణ సంస్కృతిని కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు.బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు నాయకులకు శ్రీ వెంకటేశ్వర చంద్రమోత్సవాల సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ మా పెద్దూరు గ్రామంలో ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున రాష్ట్రస్థాయి ఎద్దుల పందెం బండలాగుడు పోటీలు గనక నిర్వహించడం జరుగుతుందని, ఎద్దుల పందెం పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి ఎద్దుల జాతులు రావడం జరిగిందని,ఈ పోటీలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఎద్దుల పందెం బండలాగుడు పోటీలకు సహకరించిన దాతలువివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు,అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన పారా బ్యాడ్మింటన్ పోటీలు

### విజేతలకు బహుమతులు అందజేసిన జాతీయ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్




హైదరాబాద్, క్రీడా ప్రతినిధి, మార్చి 10: హార్ట్‌ఫుల్‌నెస్ పుల్లెల గోపీచంద్ బాడ్మింటన్ అకాడమీ లో నిర్వహించిన జాతీయ పారా బ్యాడ్మింటన్ పోటీలు ఈరోజుతో విజయవంతంగా ముగిశాయి. వివిధ విభాగాల్లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లు క్రీడాభిమానులను అలరించాయి. మిక్స్‌డ్ డబుల్స్ ఎాా3--ఎాఖ5 ఫైనల్‌లో నితేష్ కుమార్--తులసిమతి మురుగేసన్ జోడీ ప్రమోద్ భగత్--మనీషా రామదాస్ జోడీపై 22-20, 21-7 తేడాతో విజయం సాధించింది. పురుషుల ఎాఖ5 విభాగంలో శివమ్ యాదవ్ 21-14, 21-16 స్కోరుతో దేవ్ రాథిపై గెలిచాడు. ఎాఎ6 మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో కృష్ణ నగర్--నిత్య శ్రీ సుమతి శివన్ జోడీ 21-7, 21-11 తేడాతో విజయం సాధించింది. మహిళల ఎాఖ5 ఫైనల్‌లో మనీషా రామదాస్ 21-16, 18-21, 21-18 తేడాతో తులసిమతి మురుగేసన్‌ను ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. ఇతర విభాగాల్లో కూడా పలువురు క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేసి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు భారత జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ మరియు పుల్లెల లక్ష్మి ట్రోఫీలు, బహుమతులు అందజేసి అభినందించారు. క్రీడాకారులు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ ప్రతినిధులు, హార్ట్ ఫుల్ నెస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, బ్యాట్ ప్రతినిధులు యు వి ఎన్ బాబు, కానూరి వంశీ, కోచ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి మార్కులతో పాస్ కావాలి

### పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం లో ఎం ఈ ఓ సూచన



ఏన్కూర్ ,(నేటి శుభోదయ):: ఏన్కూర్ మండల పరిధిలోని బురద రాఘ పురం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ నాగిరెడ్డి మాట్లాడుతూ..... పదవ తరగతి విద్యార్థులు బాగా చదువుకొని పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు. ప్రతి సబ్జెక్టు లో మెలుకువలు తెలుసుకుంటే సులభంగా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల భవిష్యత్తుకు ఇది మొట్టమొదటి అడుగు అని తెలిపారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ,గ్రామస్తులు పాల్గొన్నారు



## గండిపేటలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల వర్క్‌షాప్

### - పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరెడ్ మెట్ , మార్చి 10:**(నేటి శుభోదయ):** రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, సభలో ప్రజా సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించే విధానాలపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మార్గనిర్దేశం చేసే ఉద్దేశంతో గండిపేటలోని గోల్కొండ రిసార్ట్‌లో నిర్వహించిన వర్క్‌షాప్‌లో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌కు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్లు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, అసెంబ్లీ విప్ వివేకానంద గౌడ్ హాజరయ్యారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను ప్రభావవంతంగా ఎలా లేవనెత్తాలి, సభా నియమాలు (రూల్ బుక్), రాజ్యాంగ అంశాలు, సభా వ్యవహారాలపై ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పిస్తూ ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, శాసన మండలి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మహమ్మద్ అలీ, మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీష్ రావు తదితర సీనియర్ నాయకులు పాల్గొని ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. వర్క్‌షాప్ ముగింపు సెషన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, అసెంబ్లీలో ప్రజల సమస్యలను సమర్థంగా ప్రతిబింబించే విధంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి వర్క్‌షాప్‌లో పాల్గొని అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావించే అంశాలపై నిర్వహించిన దిశానిర్దేశ కార్యక్రమాన్ని శ్రద్ధగా అనుసరించారు. ఇలాంటి వర్క్‌షాప్‌లు ప్రజాప్రతినిధులకు సభా వ్యవహారాలపై మరింత అవగాహన కల్పించి ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడతాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

## భార్యపై భర్త కిరాతకం.. రోకలిబండతో దాడి, ఆస్పత్రిలో మృతి



వరంగల్ ప్రతినిధి : మార్చి 10 నేటి శుభోదయ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనివ 14 డివిజన్ ఎస్సార్ నగర్ లో దారుణ ఘటన చోటుచేసుకుంది.కుటుంబ కలహాలు తీవ్ర రూపం దాల్చడంతో భర్త చేతిలో భార్య ప్రాణాలు కోల్పోయిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. వరంగల్ నగరంలోని ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ఆర్ నగర్‌లో ఆటో డ్రైవర్ అబ్బరబోయిన రాజు తన భార్య అనిత (40)తో తరచూ గొడవపడుతూ ఉండేవాడని స్థానికులు తెలిపారు. ఇదే క్రమంలో సోమవారం రాత్రి మరోసారి భార్యాభర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.ఆగ్రహానికి గురైన రాజు ఇంట్లో ఉన్న రోకలిబండతో అనిత తలపై బలంగా దాడి చేశాడు. దీంతో తీవ్రంగా గాయపడిన అనితను కుటుంబ సభ్యులు వెంటనే హుటా హుటిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.మంగళవారం ఉదయం ఎంజీఎంలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది.ఈ సమాచారం అందుకున్న ఏనుమాముల పోలీసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సురేష్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతురాలి చెల్లి సునీత ఇచ్చిన ఫిర్యాదులో కేసు నమోదు చేశారు.కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానించారు.ఘటనపై ఏనుమాముల సీఐ జవ్వాజి సురేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త రాజు ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.

## పరిసరాల పరిశుభ్రతలో నెంబర్ వన్ గా 44 వ డివిజన్

### సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల,కమీషనర్ అభిషేక్ అగస్త్య లు సైతం ప్రత్యేక దృష్టి
### నిత్యం జనంలోనే కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ
### అభివృద్దే లక్ష్యంగా పని చేస్తాం : పాలెపు వెంకటరమణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్ లో పరిసరాల పరిశుభ్రతలో నెంబర్ వన్ గా తీర్చి దిద్దిన ఘనత ఆ డివిజన్ కార్పొరేటర్ దంపతులకు దక్కింది. ఇటివల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం డివిజన్ లో ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆకస్మికంగా తనిఖీ చేసి డివిజన్లలో జరుగుతున్న పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం నిత్యం జనంలోనే ఉండి వారి సాధక బాధలను అర్థం చేసుకొని అభివృద్దే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నామని చెప్పారు. డివిజన్ ప్రజల అవసరాలను సైతం గమనించి కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ నేతృత్వంలో డివిజన్ ప్రజల సహకారంతో అభివృద్ధికి పాటు పడుతున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం రోజుకో వీధిని ఆదర్శంగా తీసుకుని మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ వేసవి కాలంలో ప్రధానంగా తాగునీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని వర్గాల ప్రజలకు నీటి వసతి 24 గంటలు పాటు అందే విధంగా కృషి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇదే తరహా అభివృద్ధికి పాటు పడతామని చెప్పారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, యువ నేత డాక్టర్ తుమ్మల యుగంధర్, ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ ఆధ్వర్యంలో నిత్యం ప్రజల అవసరాలను తీర్చడానికి తమకు అనుకూలంగా ఉండటం తమకు కలిసి వచ్చిన అంశం అని చెప్పారు. మరోవైపు తాము డివిజన్ పరిధిలో నిధుల విడుదల విషయంలో కమీషనర్ అభిషేక్ అగస్త్య అడిగిన వెంటనే విడుదల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా అభివృద్ధి కి సంబంధించిన విషయంలో తమకు అనుకూలంగా వ్యవహరిస్తూ అభివృద్ధికి కమీషనర్ మార్క్ కారణంగానే నెంబర్ వన్ స్థానంలో డివిజన్ ను నిలిపామని తెలిపారు. అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు.





## రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్వర్ణాన్ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



వరంగల్ ప్రతినిధి : మార్చి10 నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ చైర్మన్ గా ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వరరావు శనియామకం సందర్భంగా మంగళవారం ఎర్రబెల్లి స్వర్ణను హనుమకొండ వారి స్వగృహంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్, హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడెపాక గణేష్ ఆధ్వర్యంలో నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణను పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీ మరియు వరంగల్‌లో కలిసి అభినందించారు. 45 ఏళ్లుగా పార్టీలో పనిచేస్తున్న ఆమె నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, ఎస్సీ సెల్ మండల విభాగం నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విశారదన్ మహారాజ్ ను బేషరతుగా విడుదల చేయాలి

**- కొల్లు వెంకటేశ్వర రావు**



కోదాడ, నేటి శుభోదయ ::: ఖమ్మం వెలుగుమట్ల భూబాధితుల కోసం నిరాహారదీక్ష చేస్తున్న డా. విశారదన్ మహారాజ్ ను మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా తీసుకెళ్లిన పోలీసులు వెంటనే విడుదల చేయాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బాధితుల పక్షాన ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న విశారదన్ మహారాజ్ ను దౌర్జన్యంగా, బలవంతంగా, అప్రజాస్వామికంగా పోలీసులు తీసుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామిక దేశంలో అణచివేత విధానాలు, నియంతృత్వ ధోరణులకు తావులేదన్న సత్యాన్ని పాలకులు గ్రహించి తక్షణమే విశారదన్ మహారాజ్ ను బేషరతుగా విడుదల చేయాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు.

## సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకై కృషి చేద్దాం

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆమె వర్ధంతిలో వక్తల పిలుపు.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 10: సావిత్రి బాయి పూలే గారి 129 వ వర్ధతి ఈరోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో ప్రజా సంఘాల కార్యాలయంలో చేతి వృత్తిదారుల రంగారెడ్డి జిల్లా సమన్వయ కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కె.నర్సింహ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.రాంచందర్, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా గైడ్ ఇ నర్సింహ జిల్లా కన్వీనర్ గోరెంకల నర్సింహ, పద్మశాలి వృత్తి దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు విగ్నేష్ పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ (1831 జనవరి 3-- 1897 మార్చి 10) భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమానత్వం ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని అలాంటి మహనీయురాలు స్ఫూర్తితో మనం ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వర్కల బాలరాజ్,విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకోజు యాదగిరి చారి, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు ఎం జె వినోద్ కుమార్, జీఎంపీస్ జిల్ల కార్యదర్శి అమిర్ పెట్ మల్లేష్,భూషణ్, శారదా, గణేష్, బోడ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## 12న జాబ్ మేళా నిర్వహణ : జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం అర్క రెనాల్ట్ కంపెనీ లో ఉద్యోగాలు కల్పించుటకు మార్చి 12న (గురువారం) ఉదయం 10 గంటలకు జిల్లా కోర్టు ప్రక్కన గల అర్క రెనాల్ట్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్క రెనాల్ట్, ఖమ్మంలో ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్స్, సేల్స్ టీం లీడర్స్, యూజ్డ్ కార్ ఎవల్యూటర్స్ ఉద్యోగాలకు ఏదేని డిగ్రీ, మెకానికల్ డిప్లొమా, బి.టెక్ మెకానికల్ అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 18 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని, ఇన్సెంటివ్స్ ఉంటాయని తెలిపారు. మొత్తం 35 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, సత్తుపల్లి, మధిర ప్రాంతాల్లో ఉంటాయని, ఆసక్తి అర్హత గల 22 నుండి 33 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**ఆకపల్లి సర్పంచ్ నకుమల్ల ఉమా.**

**ఉప సర్పంచ్ యాట రమేష్.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 10: మంచాల మండల పరిధిలోని ఆగపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నకుమల ఉమా గ్రామ ఉపసర్పంచ్ యాట రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆగపల్లి గ్రామ పంచాయతీని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆగపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం నిరంతరం గ్రామంలో ప్రతి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తుందని తెలిపారు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామానికి అధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు దూసరి మధులత అశ్వల జ్యోతి అండెల ఐలయ్య గండెమ్మగూడ సోనీ బద్దుల సరిత. ఆగపల్లి గ్రామం పంచాయతీ కార్యదర్శి అనిల్ గౌడ్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 99 రోజుల పట్టణ ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా 48వ డివిజన్లో పారిశుధ్య పనులు

**ఆనందాన్ని వ్యక్తం చేసి ఉత్సాహంగా పాల్గొన్న**

**డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం 48 వ డివిజన్ ప్రాంతంలో కార్పొరేషన్ సిబ్బంది పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలకు నాంది పలికారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అధికంగా పారిశుద్ధ్య సిబ్బంది, పారిశుద్ధ్య వాహనాలు జెసిబి, డోజర్, రోడ్లను శుభ్రపరిచే వాహనాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, రామారావు ప్రత్యేక పర్యవేక్షణతో కార్యక్రమం విజయవంతం చేసే దిశగా ముందడుగు వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట గోవిందమ్మ , రామారావు మాట్లాడుతూ ప్రతి కుటుంబ ఆరోగ్యపరంగా పారిశుద్ధ్యనికి ప్రాముఖ్యత ఇస్తారని ఎటువంటి రోగాల బారిన పడకుండా తమ నివాసిత ప్రాంతాల చుట్టూ ఉన్న చెత్తా,చెదారాలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బందిచే పరిశుభ్రంగా ఉండే విధంగా తగు ప్రణాళిక రూపొందించు కుంటారని, కానీ పూర్తిస్థాయిలో సిబ్బంది లేక ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు . ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంతో కాకుండా వారంలో ప్రతి ఒక్క రోజు ఇటువంటి ప్రణాళిక నిర్వహించి పారిశుద్ధ్యనికి ప్రాముఖ్యత ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ, కిషన్ నాయక్, బాబా,ప్రభాకర్,రమణ, నరసింహా రావు, నాగేశ్వరరావు, ఆర్ టి సి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉత్పతుల కొనుగోళ్లలో ప్రైవేట్ ఏజెన్సీల పాత్ర ఏంటి..?

**పారదర్శకతకు కేంద్రం తీసుకుంటున్న చర్యలు తెలపండి**

**రైతుల ప్రయోజనాలు కాంక్షిస్తూ లోక్ సభలో వివరాలు కోరిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**



న్యూ ఢిల్లీ, నేటి శుభోదయ ::: వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లలో ప్రైవేట్ ఏజెన్సీల పాత్ర, వాటి ఎంపిక ప్రమాణాలు, కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో కోరారు. రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా ప్రైవేట్ కొనుగోళ్లు మరియు ప్రభుత్వ మద్దతు పథకాల మధ్య సమతుల్యత ఎలా కొనసాగిస్తున్నారో వెల్లడించాలని ప్రశ్నించారు. పార్లమెంట్ మలి విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనికి కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖల సహాయ మంత్రి భగీరథ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

### పీఎం-ఆశా ద్వారా మద్దతు ధర

ప్రధాన మంత్రి అన్నదాత ఆయ్ సంరక్షణ అభియాన్ (పీఎం--ఆశా)లోని పీఎస్ఎస్ కింద పప్పుధాన్యాలు, నూనె గింజల కొనుగోళ్లు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర నోడల్ ఏజెన్సీలుగా నాఫెడ్, నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ సంస్థలు వ్యవహరిస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన రాష్ట్ర స్థాయి ఏజెన్సీలు, సహకార మార్కెటింగ్ సమాఖ్యలు కొనుగోళ్లను నిర్వహిస్తున్నాయని వివరించారు.

### కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

రైతులకు సౌలభ్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతుల ఉత్పత్తి, మార్కెటింగ్ అవసరాలు, నిల్వ, రవాణా సదుపాయాలను పరిగణనలోకి తీసుకుని ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### రైతుల ఖాతాల్లోకే చెల్లింపులు

కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)ను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డీబీటీ ద్వారా జమ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు కొనుగోళ్లు నిర్వహించే తేదీలు, కేంద్రాల వివరాలు, నాణ్యత ప్రమాణాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి.**

**గడప గడపకు సంక్షేమ పథకాలు**

**ప్రజల వద్దకే పాలన ఇదే ప్రజా పాలన.**



ఇబ్రహీంపట్నం )నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 10: "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" లో భాగంగా తుర్క యంజాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ సమావేశానికి హాజరైయినా శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ . ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి"ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" లో భాగంగా తుర్క యంజాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.నియోజకవర్గం అభివృధి కోసం అన్ని శాఖలు సమానవ్యం తో పని చేయాలనీ ఎమ్మెల్యేసూచించారు.అధికారులు అందరు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు.. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎవరైన సరే అంతిమలక్ష్యం ప్రజాసంక్షేమమే అని అన్నారు. గడపగడప కు సంక్షేమ పథకమే కాంగ్రెస్ లక్ష్యం ప్రజాపాలన లో ప్రజలవద్దకే పాలన,అధికారులు ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండాలి.ప్రతీ గ్రామం,ప్రతీ పట్టణం అభివృధి చెందాలి.నియోజకవర్గం లో ప్రతీ మూల అభివృద్ధి చెందాల్సిందే.అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పని చేస్తేనే అభివృద్ధి.నియోజకవర్గం ని అభివృద్ధి చేస్తానని ఆనాడు అంబేద్కర్ చౌరస్థలో లిఖిత పూర్వకంగా రాశి ఇచ్చాను.ఇచ్చిన ప్రతీ మాటను నెరవేర్చి తీరుస్తా.నియోజకవర్గం లో ప్రతీ చోట అండర్ డ్రైనేజి వ్యవస్థ, శానిటైజింగ్ ఉండేలా అధికారులు చూడాలి.

## ఈ నెల 13న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి కల్పనాధికారి వై.తిరుపతిరావు**




మంథని/పెద్దపల్లి , మార్చి -10 నేటి శుభోదయ : జిల్లాలోని నిరుద్యోగ యువతీ ,యువకులకు కరీంనగర్ లోని డాక్టర్. రెడ్డీస్ ఫౌండేషన్ లో ఉద్యోగ అవకాశాలకై ఉచిత భోజన వసతితో కూడిన 3నెలల శిక్షణ, వెంటనే ఉపాధి కల్పించుటకు మార్చి 10 మంగళవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి వై.తిరుపతిరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు కరీంనగర్ లోని డాక్టర్. రెడ్డీస్ ఫౌండేషన్ లో ఉద్యోగ అవకాశాలకై ఉచిత భోజన వసతితో కుడినా 3 నెలల శిక్షణతో ఉపాధి అవకాశాలూ, సోలార్ ప్యానెల్స్ ఇన్స్టాలేషన్ ,ఇంగ్లీష్ కమ్యూనికేషన్ సాఫ్ట్ స్కిల్ కంప్యూటర్, ఇంటర్వ్యూ, స్కిల్ శిక్షణ కల్పిస్తున్నామని అన్నారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సంస్థలో 20 పోస్టులు ఖాళీగా ఉన్నాయి డిప్లమా, బిటెక్, ఎలక్ట్రికల్ మెకానికల్ ఆపై విద్యార్హత సాధించిన వారు అర్హులని ,వయస్సు 18 సంవత్సరాలు నుండి 28 సంవత్సరాల లోపు ఉండాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు మార్చి 13న ఉదయం 11 గంటల కు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యుత్ ప్రైవేటీకరణను బిల్లును ఉపసంహరించుకోవాలి

**విద్యుత్ జేఏసీ నాయకుల అల్టిమేట్ లేకుంటే సమ్మెలోకి వెళతాం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం లో నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ ఇంజనీర్ వర్కర్స్ యూనియన్ తరపున మధ్యాహ్న భోజన విరామ సమయంలో విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రజల మీద , భవిష్యత్తు మీద భారం పడే విధంగా విద్యుత్తును ప్రైవేటుపరం చేయడానికి ఈ పార్లమెంటు సమావేశాలలోనే బిల్లు ఆమోదా నికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించినది అని , ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది . ఒక వినతిపత్రాన్ని మేనేజ్మెంట్కు కు అందజేసింది. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు దేశ భవిష్యత్తు కు భారం , రైతులకు సామాన్య ప్రజలకు ఉద్యోగులకు నష్టం కలిగించే విద్యుత్ ను ప్రైవేటు వ్యక్తుల చేతులకు అప్పగించే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉద్యోగులు , కార్మికులు , ఇంజనీర్లు అందరూ కలిసి ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నట్లు వారు తెలియజేశారు. దేశ భవిష్యత్తు రైతుల ,




సామాన్య ప్రజానీకాలపై ఆర్థిక ప్రభావితం చేసే పరిస్థితి అని సబ్సిడీలు పోయి ప్రజలపై భారాలు పడతాయని తద్వారా అన్ని రకాల దరల పెరిగి , ద్రవ్యాలు బలం ఏర్పడి దేశం సంక్షేమంలోకి వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ టి.శేషగిరిరావు , కో చైర్మన్ ఎం.సత్యనారాయణ రెడ్డి , కన్వీనర్ ఇంజనీర్స్ నాయకులు ఆనంద్ , డిప్లమా ఇంజనీర్స్ నాయకులు నాగమల్లేశ్వరరావు , ట్రేడియన్ నాయకులు కే నాగేశ్వరరావు , ముడిక శ్రీను , బీసీ సంఘ నాయకులు నాగేశ్వరరావు , ఓసీ సంఘ నాయకులు నరేష్ కుమార్ , శ్రీధర్ , ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు . అనంతరం ఒక వినతి పత్రాన్ని అందజేశారు.

## కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్



మంథని/పెద్దపల్లి, మార్చి -10 నేటి శుభోదయ: నూతనంగా ప్రారంభించిన మండల రెవెన్యూ అధికారి కార్యాలయం ద్వారా మండల ప్రజలకు మెరుగైన సేవలు వేగవంతంగా అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 75 లక్షల రూపాయల గ్రాంట్ నిధులతో నూతనంగా నిర్మించిన మండల రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి




ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష... మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఎం.ఆర్.ఓ కార్యాలయ నిర్మాణం చాలా రోజులుగా పెండింగ్ లో ఉందని, 75 లక్షల రూపాయలతో అన్ని వసతులతో కూడిన నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. నూతన కార్యాలయం నుంచి ప్రజలకు మెరుగైన సేవలు అందాలని, వారి సమస్యలు సత్వరపు పరిష్కారం అయ్యే దిశగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ గ్రామాలను క్లస్టర్ గా విభజించి ప్రతి క్లస్టర్ కు గ్రామ పరిపాలన అధికారి నియమించామని తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత డిస్పోజ్ చేయాల్సి ఉంటుందని , ప్రతి దరఖాస్తు వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ.....ప్రజలకు సేవలు అందించే రెవెన్యూ శాఖకు మండలంలో మంచి కార్యాలయం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంపు ,నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద రైతులకు ఉన్న భూ హక్కుల సంరక్షణ కోసం భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు, ఎంపిడిఓ రామ్మోహన్ చారి,ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్బంగా ఇద్గాహ్ ఏర్పాట్లను పర్యవేక్షించిన

**నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్**



నారాయణఖేడ్ మార్చి 10 నేటి శుభోదయం ప్రతినిధి: నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో ఈ నెల 18.న జరగనున్న ముస్లిం సోదరుల పవిత్ర పండుగ రంజాన్ (ఈద్) సందర్భంగా ఇద్గాహ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు నమాజ్ నిర్వాహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. నమాజ్ సమయంలో ప్రాంతం శుభ్రత, తాగునీటి సౌకర్యం మరియు ఇతర అవసరమైన ఏర్పాట్లు పూర్తిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు: తాహిర్ అలీ, కౌన్సిలర్లు వివేకానంద, మహేందర్, లక్ష్మణ్, బాణపురం రాజు,షారుఖ్,మైతబ్,గోపాల్ రెడ్డి, విట్టల్,సుబర్,ఆనంద్ స్వామిసమద్, అసిఫ్, సఫి ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న

**ఖేడ్ చైర్మన్ నగేష్ షేట్కార్**



నారాయణఖేడ్ మార్చి 10 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ నియోజికవర్గం కంగ్టి మండలం గాజుల్ పాడ్ గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్ గారి ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్ పాల్గొని కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ హౌసింగ్ స్కీం ద్వారా ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కలగాలనే లక్ష్యంతో ఇలాంటి పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీంమ్ రావు, ఉపసర్పంచ్ శాంతమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి కుమార్,-రాజు మనోజ్ , మారుతీ రావు, విఠల్, విట్టల్ రావు, మస్తాన్, దొండిభ రావు,చామకురా పాండు, సాయి చరణ్ తదితరులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన :ఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్లు



నారాయణఖేడ్ మార్చి 10 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మూడవ వార్డు లో గతంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్ మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షేట్కార్ పట్టణ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం 3.వ వార్డు లోని వీర భద్రేశ్వర స్వామి ఆలయం వద్ద నూతన బోరు ను మంగళవారం ప్రారంభించిన నారాయణఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్లు బి రాజు, షారుక్ ఖాన్,రుక్మిణి గోపాల్ రెడ్డి, ఆనంద్ స్వామి, మాజీ ఎంపీటీసీ ముంతాజ్ తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు చట్టానికి కాదు... మన ప్రాణాల రక్షణ..

### ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

### - సురక్షిత ప్రయాణం చేయండి: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి



సంగారెడ్డి జిల్లా మార్చ్ 10 నేటి శుభోదయ ప్రతినిధి: రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి మరియు ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడానికి సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించి, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచనలు ఇచ్చారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధిస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి తెలిపారు.. "ట్రాఫిక్ నిబంధనలు చట్టానికి మాత్రమే కాదు, మన ప్రాణాల రక్షణ కోసం అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలి" అని సూచించారు. ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, బాధ్యతతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములు కావాలని కోరారు.



## మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలి

### కాల్వ శ్రీరాంపూర్ కే.జి.బి.వీ లో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, మార్చి-10 నేటి శుభోదయ: విద్యార్థినులకు మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో కే.జి.బి.వీ ను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కేజీబీవీ లోని తరగతి గదులు, డైనింగ్ హాల్ , కిచెన్ ఏరియా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా కేజీబీవీ పరిసరాలను క్లీన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థినులకు అందించే ఆహారం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం అవసరమైన మేర పోషకాలు వచ్చే విధంగా చూడాలని అన్నారు. అంతకు ముందు ఓదెల మండలం కొలనూరు గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా అమలు చేస్తున్న పారిశుధ్య పనులు, ఫైల్ క్లీయరెన్స్ అంశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణ స్వీకరరానికి తరలిరండి

### - టిపిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్ధం అశోక్ పిలుపు



వరంగల్ ప్రతినిధి : మార్చి 10 నేటి శుభోదయ : టిపిసిసి రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా నూతన నియమితులైన మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో మార్చి 12న చలో హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ వేదికగా సత్యనారాయణ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం కార్యక్రమం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకరణ ఉత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు, బొమ్మ మహేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని వరంగల్ బాలసముద్రంలో నేటి శుభోదయ పత్రికతో మంగళవారం టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఎస్సీ విభాగం కాంగ్రెస్ పార్టీ,సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయాలని అర్షం ఆశోక్ పిలుపునిచ్చారు

## జిల్లా అర్చగా సంగం ఆధ్వర్యంలో నూతన పంచాంగం ఆవిష్కరణ



సదాశివపేట మార్చి 10 నేటి శుభోదయ ప్రతినిధి : కొలనుభారతి పంచాంగ ఆవిష్కరణ సంగారెడ్డి జిల్లా జంగమ అర్చక పురోహితుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సదశివపేటలోని స్థానిక పెద్ద మఠం నందు అర్చకుల సమక్షంలో నూతన పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించరూ. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా జంగమ పురోహిత అర్చక సంఘం అధ్యక్షులు మడుపతి సంతోష్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించరూ. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బసవలింగస్వామి, కోశాధికారి శివప్రసాద్ స్వామి, కార్యచరణ అధ్యక్షులు అయ్యప్ప స్వామి,సలహాదారు నాగస్వామి అలాగే ప్రవీణ్ స్వామి వీరస్వామి నరేష్ స్వామి పెద్దమఠం లింగానంద స్వామి శివకోటి స్వామి ప్రతి సంవత్సరం కూడా వీటి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జంగం అప్పుడు ఇతర సంక్షేమ సంఘాన్ని అభివృద్ధి పరిచయంలో సంగారెడ్డి జిల్లా అర్చకులు ముందుండి పాల్గొనడం జరుగుతుంది

## సదాశివపేట నుండి కొండగట్టుకు పాదయాత్ర



సదాశివపేట మార్చి 10 నేటి శుభోదయ ప్రతినిధి : పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ లో నెలకొన్న శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం నుండి నాగుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులు మంగళవారం కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా నాగుల విజయకుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా భక్తులతో కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరడం జరుగుతుందని అన్నారు. కోరిన కోరికలు తీర్చే కొండగట్టు అంజన్న స్వామి ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ పాదయాత్రలో మంబిగారి ఆంజనేయులు, దూరజి నాగరాజ్, సిల్వరి అంబదాస్, మంబిగారి రమేష్, అల్లం శీను, చిన్న, సీరుడి శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు మంగళవారం జిల్లా పరిధిలో పలు ఆరోగ్య కార్యక్రమాలను సందర్శించి పరిశీలించారు. మొదటగా పిహెచ్ సి తిరుమలాయపాలెం ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న హెచ్ పివి టీకా కార్యక్రమం అమలును పరిశీలించారు. టీకా తీసుకునే బాలికలు వయస్సు ధృవీకరణ పత్రాలు తీసుకువచ్చారా, తల్లిదండ్రులు వారితో పాటు వచ్చారా, టీకా తీసుకున్న తర్వాత 30 నిమిషాలు పరిశీలనలో ఉంచుతున్నారా, అలాగే టీకా తీసుకునే ముందు ఆహారం తీసుకున్నారా అనే విషయాలను పరిశీలించారు. అలాగే 99 రోజుల కార్యక్రమం నివేదికలు, ఓడికే టూల్ కిట్, హెచ్ ఎం ఐఎస్ నమోదు, మాతా శిశు ఆరోగ్య కార్యక్రమం, హెచ్ పి వి టీకా పురోగతి, ఈ -ఆరోగ్యం నాలుగు మాడ్యూల్స్ అమలును పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు. అనంతరం పిహెచ్ సి సుబ్లేడ్ ను సందర్శించి నిర్వహించిన ఆశా దినోత్సవ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల ఆశా దినోత్సవ అంశం పై ఆశా కార్యకర్తలతో చర్చించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను పెంచడం, శిశు మరణాలను తగ్గించడం కోసం ఆశా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమం లో ఆశా కార్యకర్తలు చురుకుగా పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తిరుమలాయపాలెం మండలం జల్లెపల్లి గ్రామం లో నిర్వహించిన ఆశా దినోత్సవ సమావేశం లో పాల్గొని జీవనశైలి సంబంధిత




వ్యాధులు గురించి వివరించారు. ప్రస్తుతం ప్రజల్లో మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. అసమతుల ఆహారం, వ్యాయామం లేకపోవడం, ధూమపానం, మద్యం సేవించడం వంటి అలవాట్లు ఈ వ్యాధులకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల్లో సమతుల ఆహారం, క్రమమైన వ్యాయామం, ఆరోగ్య పరీక్షలు పై అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. అలాగే "పరిశుభ్రతే దైవం" అనే భావనతో ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమం ను గ్రామాలలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా జల్లెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు పరీక్షలపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. విద్యార్థులు సమయపాలనతో చదవడం, ప్రతిరోజూ పునశ్చరణ చేయడం, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం, ఒత్తిడికి లోనుకాకుండా చదువుపై దృష్టి పెట్టడం వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. అలాగే ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి పౌష్టికాహారం తీసుకోవడం, తగిన విశ్రాంతి తీసుకోవడం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు డాక్టర్ రామారావు ని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్న లాప్రోస్కోపిక్ సర్జరీలు

### జిల్లా సూపర్డెంట్ డాక్టర్ కె శ్రీధర్

మంథని/పెద్దపల్లి,మార్చి -10 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా బొశీపల్లి కి చెందిన 30 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది మరియు అదే విధం గా మంచిర్యాల కి చెందిన 40 సంవత్సరాల ఒక వ్యక్తి కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ నెల క్రితం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ మరియు ఇన్ఫెక్షన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గడం కోసం 3 వారాలు మందులు ఇవ్వడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గిన తరువాత ఈ రోజు ఇద్దరు పేషెంట్ లకు అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పెద్దపల్లి కి చెందిన 33 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గర్భాశయం రెండు భాగాలుగా ఉండడం గమనించారు. ఒక భాగం లో మరియు అటు వైపు గర్భాశయ నాళం లో ఎన్డోమెట్రియోసిస్ అనే వ్యాధి ఉందని గుర్తించి



చెడిపోయిన భాగాన్ని తొలగించడం జరిగింది. ఇట్టి సర్జరీల లో పాల్గొన్న వైద్యుల బృందం లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ స్వాతి, డాక్టర్ రామమం, డాక్టర్ భవాని. ఈ మూడు సర్జరీలు చేసిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ను కలవవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ , ఆర్ ఎం ఓ ను నేరుగా సూపరింటెండెంట్ ను సంప్రదిశీచగలరు. ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ తెలియచేయడమైనది. ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.

## మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే

### తలకొండపల్లి, గట్టు ఇప్పలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్ శిబిరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తలకొండపల్లి ప్రాథమిక కేంద్రం డాక్టర్ స్నేహ లత



నేటిశుభోదయ: తలకొండపల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలకొండపల్లి లో మెగా హెల్త్ క్యాంప్ డాక్టర్ స్నేహ లత ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల గ్రామాల అభివృద్ధి భాగంగా ప్రజా సమస్యలపై అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. తలకొండపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరతను త్వరలోనే పరిష్కరిస్తామని, త్వరలోనే ఇక్కడ 30 పడకల ఆస్పత్రి కి మంజూరైయ్యే విధంగా ఆరోగ్య శాఖ మంత్రినీ కోరానని, గ్రామాలలో పారిశుద్ధ్యం ఆరోగ్య, విద్య, మొదలగు అంశాలపై సంబంధిత అధికారులకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన ప్రాంతం బిడ్డని కాబట్టి ఈ ప్రాంత అభివృద్ధి కోసం వారు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారులు మాట్లాడుతూ మండలం ప్రజలందరూ మెగా హెల్త్ క్యాంప్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలనీ మెగా హెల్త్ క్యాంపులో డాక్టర్ పి, సిరి చందన్ గైనకాజీస్ట్, డాక్టర్ ఏ సౌందర్య చిన్న పిల్లల వైద్య నిపుణులు , డాక్టర్ సరయు లాస్య రెడ్డి, కంటి వైద్య నిపుణులు, డాక్టర్ ప్రవీణ్ కుమార్ డెంటల్ పండ్లు, డాక్టర్ శ్రావ్య జనరల్, మెడికల్, తో పాటు ప్రతి ఒక్క వైద్య నిపుణులు ఉంటారు కాబట్టి మండలంలోని ప్రతి గ్రామాల ప్రజలు మెగా హెల్త్ క్యాంప్ ని సద్వినియోగం తీసుకోవాలని వైద్య నిపుణులు హెచ్ సి ఓ కృష్ణారెడ్డి,ఉప డి ఎం హెచ్ ఓ లలిత. పేద ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, సిస్టర్స్, రోగులకు సరైన చికిత్స చేయాలని, నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర సిసి రోడ్డు వెయ్యాలని, ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం నుండి ప్రధాన రహదారి వరకు ఉన్న రోడ్డుకు సీసీ వేయాలనిఎమ్మెల్యేకు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్, ఎంపీడీవో శ్రీకాంత్, ఎంఈఓ,చాప్ల నాయక్, అమంగల్ సీఐ,తలకొండపల్లి ఎస్సై,ఏఎంసి వైస్ చెర్మన్ భాస్కర్,డోకూరు ప్రభాకర్ రెడ్డి, యాట నర్సింహా, శ్రీనివాస్ రెడ్డి,చెర్ల వెంకట్ రెడ్డి,అజీమ్, రవీందర్,మోహన్ రెడ్డి,గుజ్జల మహేష్,అశోక్, అజీజ్, కోటేశ్వర్, విటల్, మల్లేష్,జంగారెడ్డి, రఘు రాములు, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.






## గండిపేటలోని గోల్కొండ రిసార్ట్స్ లో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేల వర్క్‌షాప్ కార్యక్రమం



సదాశివపేట మార్చు 10 నేటి శుభోదయ ప్రతినిధి : ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే కే. మాణిక్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యలను సమర్థంగా ప్రస్తావించే విధానం, ప్రభుత్వ విధానాలపై పార్టీ తరపున తీసుకోవాల్సిన వైఖరి గురించి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసింది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల సమస్యలను బలంగా వినిపించడంతో పాటు పార్టీ విధానాలను సమర్థంగా ప్రతిపాదించాలని నాయకత్వం సూచించింది. కార్యక్రమంలో పలువురు బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు అందజేత..



సికింద్రాబాద్ మార్చ్ 10 నేటి శుభోదయ ప్రతినిధి : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోనిఎంబీబీఎస్చదివే విద్యార్థులకు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి వైద్య విద్యకు అయ్యే ఫీజును ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా చెక్కుల రూపంలో అందజేశారు.

**15 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు అందజేశరు**

**దాదాపు 10 లక్ష రూపాయల చెక్కులురి**

దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మాట్లాడుతూ బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు చెక్కులు అందజేయడం నిజంగా అభినందనీయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ దీ=వా పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు ,చర్లపల్లి డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యస్.బి.ఐ.టి. లో ప్రారంభమైన 5 రోజుల ఏ.ఐ. వర్క్‌షాప్



ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యా, ఉపాధి రంగాలలో ఏ.ఐ. ద్వారా శిక్షణను పొందే విధానాలపై తమ కళాశాలలో 5 రోజుల వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సాఫ్ట్‌వేర్ రంగ ఉద్యోగానికి సిద్ధమవుతున్న విద్యార్థులు స్మార్ట్‌వేలో అభ్యసించాలని కోరారు. టెక్నికల్ స్కిల్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ పెంపొందించడానికి కృతిమ మేధ ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె.ఎల్. యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ కరీమున్నీసా పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. శిక్షణకు సంబంధించి ఎప్పుడైనా, ఎక్కడైనా నేర్చుకునే సౌలభ్యం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా కలుగుతుందని డాక్టర్ కరీమున్నీసా తెలిపారు. కృతిమ మేధను ఈ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో అనుసంధానిచడం ద్వారా క్రిటికల్ థింకింగ్, అతిక్లిష్టమైన ప్రశ్నలకు పరిష్కారం, డీబగ్గింగ్ ఆప్టిమైజ్డ్ సొల్యూషన్స్‌ను అందిస్తుందని తెలిపారు. ఏ.ఐ. తో శిక్షణను అందించడంలో ఛాట్ జిపిటి, గిట్‌హబ్, కో పైలట్ వంటి టూల్స్‌ను ఉపయోగించవచ్చని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. కోడింగ్‌కు ప్రత్యేకించి లీట్‌కోడ్, హ్యాకర్‌ర్యాంక్, కోడ్‌చెఫ్ వంటి సాధనాలను వినియోగించుకోవాలని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఏ.ఐ. అనుసంధానమైన కోడింగ్ పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు గుర్తింపు, సర్టిఫికేట్స్, బ్యాడ్జస్ వంటివి సాధించగలరని, వారి ప్రతిభ ఆన్‌లైన్‌లో వివిధ కంపెనీలవారికి అందుబాటులో ఉంటుందని తద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ సయ్యద్ కరీమున్నీసాను సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, సి.యస్.ఈ. విభాగపు అధిపతి డాక్టర్ సుప్రియామీనన్, సి.యస్.ఈ. (ఏ.ఐ.యమ్.ఎల్) విభాగపు అధిపతి డాక్టర్ కె. స్ఫూర్తి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డాక్టర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి మున్సిపాలిటీ 23 వ వార్డులో ఘనంగా మహిళా దినోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరైన టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి మార్చ్ 10 నేటి శుభోదయ ప్రతినిధి : కూన గంగమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణం లోని 23 వ వార్డుల్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు నిర్మలా జగ్గారెడ్డి ని ఘనంగా సన్మానించారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగిన రోజే ఈ సమాజం ఎదుగుతుందని అన్నారు. సమాజం లో ప్రతీ మహిళా తనకంటూ ఒక గుర్తింపు ను కలిగి ఉండాలని, కుటుంబ బాధ్యతలను నిర్వర్తించడం తో పాటు వ్యక్తిగతంగా తన అభిరుచి కి తగ్గట్టు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, యువజన సంఘాల నాయకుడు కూన వేణు, కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైదర్గూడా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీగా కె రామాచారి నియామకం:చేట్టిగారి నరేందర్రావు.



రాజేంద్రనగర్,మార్చి10(నేటి శుభోదయ):బిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తను అధిష్టానం గుర్తించి ఉన్నత శిఖరాలకు చేర్చడం జరుగుతుందని హైదర్గూడా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేట్టిగారి నరేందర్రావు(చిన్న) తెలిపారు.మంగళవారం ఎర్రబోడ వికర్ సెక్షన్ కాలనీకి చెందిన కె రామ చారిని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు హైదర్గూడా డివిజన్ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీగా నియమిస్తున్నట్లు ఆయన సూచించారు.ఈసందర్భంగా హైదర్గూడా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ రామాచారి మాట్లాడుతూ..పార్టీ అధిష్టానం నాపై నమ్మకంతో పదివి అప్పజెప్పినందుకు దానికి అనుగుణంగానే కష్టపడి పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు.దానికి తోడు బిసి వర్గాలను పార్టీ పరంగా సమకూర్చే పదవులు, బాధ్యతలు,పోరాట పటిమ తదితర అంశాలపై అందర్నీ కలుపుకొని పోరాటం చేయడం జరుగుతుందని ఆయన సూచించారు.అంతేకాకుండా పార్టీ అధిష్టానం సూచించిన మార్గదర్శకాలు తూచా తప్పకుండా పాటిస్తూ అధికార పార్టీ ప్రజలకు చేసిన వాగ్దానాలను అమలుపరిచే విధంగా పోరాటం చేయడం జరుగుతుందన్నారు.

## సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రిహరీష్ రావుని కలిసిన మునిపల్లి మండల ఇబ్రహీంపూర్ బిఆర్ఎస్ పార్టీనాయకులు



మునిపల్లి మార్చ్ 10 నేటి శుభోదయ ప్రతినిధి : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులుపైతర సాయికుమార్ తో కలిసి మునిపల్లి మండల ఇబ్రహీంపూర్ బిఆర్ఎస్ పార్టీనాయకులమాజీ మంత్రి హరీష్ రావుని హైదరాబాద్ వారివాసంలో కలిసి మునిపల్లి మండలం ఇబ్రహీంపూర్ లో కొన్ని సర్వే నంబర్లురెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతోవక్స్ బోర్డ్ కు సంబంధం లేకున్నవక్స్ బోర్డ్ భూములని చూపిస్తూ రైతులకు ఇబ్బంది పెడుతున్న విషయాన్నిహరీష్ రావుదృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే సంబంధిత మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డితో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో మునిపల్లి మండల తాజా మాజీ జడ్పిటిసిపైతరమీనాక్షిసాయికుమార్ మండల నాయకులు ఐదలాపురం బక్కన్న ఇబ్రహీంపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు మున్నూరు నాగన్ననాయకులు సిరాజుద్దీన్ శేఖర్ పోయిని శ్రీశైలం మున్నూరు అంజన్న గొల్ల రాజుబోయిని భరత్ గౌండ్ల అంజయ్య గౌడ్ గౌండ్ల యాదయ్య గౌడ్ , మక్బూల్ ఖయ్యూం , మున్నూరు దీపక్ గొల్ల ఓంకార్ గొల్ల మల్లేశం, బోయిన మహేష్ , తదితరులు పాల్గొన్నారు

# డ్వాక్రా మహిళ బిల్డింగ్ నిర్మాణం కోసం 150 గజాల స్థలం భూదానం

### మండలం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ దెంది రామ్నాథ్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)మార్చి 10: మంగళవారం మాల్ కిషన్ పెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో డ్రోక్రా మహిళా బిల్డింగ్ కోసం 150 గజాలు స్థలం దానంగ దెందినర్సిరెడ్డి పుష్పలీల కుమారుడైన దెంది రామ్నాథ్ రెడ్డి భూదానం చేసినారుఇట్టి కార్యక్రమానికి మాల్ సర్పంచ్ బెల్లి అశోక్ మాజీ సర్పంచ్ బెల్లిజంగయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లిక్కి రాజారెడ్డి ఉప సర్పంచ్ మల్లమ్మ వార్డ్ నెంబర్ బట్టు లింగం రామలింగం సాయిలు వెంకటయ్య కృష్ణయ్య మాల్ గ్రామ సభ్యులు విహెచ్పిఎస్ యాచారంమండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ప్రావీణ్య, తో నిర్మల, జగ్గారెడ్డి రివ్యూ సమావేశం



సంగారెడ్డి మార్చ్ నేటి శుభోదయ ప్రతినిధి : నియోజకవర్గం లోని ప్రభుత్వ గర్ల్స్ ,బాయ్స్ హాస్టళ్లు, హై స్కూల్ లు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల లో బాత్ రూమ్ లు, అదనపు గదులు, స్వంత భవనాలు, మంచి నీటి వసతుల కల్పన కోసం కలెక్టర్ ప్రావీణ్య, నిర్మల, జగ్గారెడ్డి రివ్యూ సమావేశంఏప్రిల్ 10 వ తేదీ లోపల హాస్టల్ లు, స్కూల్స్, కళాశాలలో అవసరమైన వసతుల కోసం ప్రతిపాదనలు సిద్ధంచేసితనకుసమర్పించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రావీణ్యప్రభుత్వ విద్యా సంస్థల్లో వసతుల కల్పన కోసం 60 శాతం పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో పాటు 40 శాతం నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకువస్తామని తెలిపిన జగ్గారెడ్డి, నిర్మలకలెక్టర్ రివ్యూ సమావేశం లో పాల్గొన్న సిపిఒ, బిసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు, అన్ని జూనియర్ , డిగ్రీ కలశాల ప్రిన్సిపల్స్ సమావేశం లో పాల్గొన్న కూన సంతోష్, మున్సిపల్ చైర్మన్ వనిత, వైస్ చైర్మన్ షఫీ, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లె సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు, నియోజకవర్గ ఇంచార్జి ఆంజనేయులు, సిడిసి చైర్మెన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిద్రు ప్పా రఘు గౌడ్, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా రెడ్డి, పార్టీ అధ్యక్షు లు జార్జ్, సిద్దన్న, బుచ్చి రాములు, మోతి, కంది సర్పంచ్ శ్రీరామ్ లతో పాటు పలువురు నాయకులు

# ఆరెంద జడ్పిహెచ్ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా ఫేర్వెల్ కార్యక్రమం




మంథని రూరల్ ,మార్చి-10 నేటి శుభోదయ: మంథని మండలం లోని ఆరెంద గ్రామం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఘనంగా ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అతిథులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు మాట్లాడుతూ... పదవ తరగతి విద్యార్థులు జీవితంలో ఒక ముఖ్యమైన దశలోకి అడుగుపెడుతున్నారని తెలిపారు. రాబోయే పబ్లిక్ పరీక్షలను ఎలాంటి భయం లేదా ఒత్తిడి లేకుండా ధైర్యంగా రాయాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పాఠాలను పునరావృతం చేసుకుంటే తప్పకుండా మంచి ఫలితాలు సాధించగలరని విద్యార్థులను ప్రోత్సహించారు. క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి చదివే అలవాటు ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సి.ఆర్.పి మల్లన్న మాట్లాడుతూ... పదవ తరగతి తర్వాత విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో చేరినప్పుడు మంచి విద్యార్థులుగా గుర్తింపు పొందాలని అన్నారు. కేవలం చదువు మాత్రమే కాకుండా మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, సమాజానికి ఉపయోగపడే లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. తమ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఇతర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు కూడా పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, సమయపాలన ఎలా పాటించాలి, ప్రశ్నాపత్రాన్ని ఎలా చదవాలి, సమాధానాలను ఎలా రాయాలి అనే విషయాలపై విలువైన సూచనలు, సలహాలు అందించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థులు కూడా ఈ సందర్భంగా తమ అనుభూతులను వ్యక్తం చేశారు. పాఠశాలలో గడిపిన రోజుల్ని గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయుల ప్రేమ, మార్గదర్శకత్వం తమ జీవితానికి ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు గుర్తుగా ఒక జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాటలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ అలరించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల ఉత్సాహం, ఆనందంతో నిండిపోయింది. పాఠశాలలో విద్యార్థులు పరస్పర ప్రేమాభిమానాలతో కలిసి పాల్గొని ఈ ఫేర్వెల్ వేడుకను స్మరణీయంగా మార్చారు.

# షాద్ నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అక్రమాలు

### వసూళ్లకు నిలయాలు..అవినీతికి ఆనవాళ్లు...
### సబ్-రిజిస్ట్రేషన్..కార్యాలయాలు..
### ఒక్కో డాక్యుమెంట్కు రూ 1000 రూపాయలు...
### సంతకాలకు రూ 100 చొప్పున వసూల్...

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 10 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో రాష్ట్రంలో సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయాలు వసూళ్లకు నిలయాలుగా మారాయి. అవినీతికి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి. పత్రాలన్నీ సక్రమంగా ఉన్నా.. ఎంతోకొంత ముట్టచెబితేనే పక్కాగా పని అవుతుంది. కొందరు డాక్యుమెంట్ రైటర్లే వసూళ్ల రాయుళ్లుగా చలామని అవుతున్నారు. అధికారుల వాటా కలుపుకునే డాక్యుమెంట్ తయారీ ఖర్చుల కింద వసూలు చేస్తున్నారు.రాష్ట్రంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో తరచూ లంచాలు తీసుకుంటూ అధికారులు ఏసీబీకి పట్టుబడుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి.. రిజిస్ట్రేషన్లు చేసి అందిన మేరకు దోచుకుంటున్నారు. ఆస్తి విలువను బట్టి కనీసం రూ.2 వేల నుంచి రూ.లక్షల వరకు వసూలు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్కు అనుకూలంగా పత్రాల తయారీకయ్యే ఖర్చులతో పాటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ముట్టజెప్పాల్సిన సొమ్మును డాక్యుమెంట్ రైటర్లు తీసుకుంటున్నారు. లింకు డాక్యుమెంట్లు సక్రమంగా లేకపోవడం, సాక్షులు అందుబాటులో లేకపోతే సర్దుబాటు చేయడం, రిజిస్ట్రేషన్ విలువ తగ్గించి చూపించేందుకు ముక్కు పిండి అదనంగా గుంజుతున్నారు.






#### సంధ్యా వేళల్లో వసూల్....

అన్న నమస్తే... మన షాప్ నుండి ఇవాళ ఎన్ని డాక్యుమెంట్లు వచ్చినాయి..? సార్ పంపిండు లేట్ అయితుంది త్వరగా చెప్పు..? అంటూ డాక్యుమెంట్ రైటర్ అదే గారికి ఓ వ్యక్తి డాక్యుమెంట్ కు వెయ్యి రూపాయలు చొప్పున సాయంత్రం వసూలు చేస్తూ జమ చేసిన నగదు సదర్ అధికారులు భాగస్వాములై పంచుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత సంతకానికి ?100 చొప్పున వసూలు చేస్తున్నారు. ఇదెలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ అధికారులు దాడులు జరుగుతున్న అధికారులను మాత్రం చర్లం లేదని ప్రజలు నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..



## నవీపేట్ మండలం నాగేపూర్ గ్రామంలో ఎగ్జామ్ ప్యాడ్ల పంపిణీ కార్యక్రమం






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 10 నేటి శుభోదయ : నవీపేట్ మండలంలోని నాగపూర్ గ్రామంలో ముస్లిం మైనార్టీ సభ్యులు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు,పెన్నులు,పెన్సిల్లు ఎగ్జామ్ కు అవసరమయ్యే వస్తువులను నాగపూర్ మైనారిటీ సభ్యులు విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ అల్లావుద్దీన్ మాట్లాడుతూ....విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి నాగపూర్ గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు.విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఎటువంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మునీర్,సభ్యులు హనీఫ్,ఆరిఫ్, ముస్తఫా, అన్వర్, అన్సార్,షారోన్,రహమత్ అలీ,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

### కోనయపల్లి, సంతాపూర్, చౌవులపల్లిలో అభివృద్ధి పనుల ప్రారంభం




కేశంపేట, నేటి శుభోదయ: 99 రోజుల ప్రజా పాలన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్య, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కోనాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సిగ్గేషన్ షెడ్డును టైప్--1 నుండి టైప్--2గా మార్చే పనులను ప్రారంభించారు. అలాగే గ్రామంలో కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణంతో పాటు మురుగు కాలువ చివరలో సోక్ పిట్ నిర్మాణానికి ముగ్గు వేసి పనులు ప్రారంభించారు.సంతాపూర్ గ్రామపంచాయతీలో కూడా సిగ్గేషన్ షెడ్డును అఫ్ గ్రేడ్ చేయడంతో పాటు రెండు డ్రై వేస్ట్ కలెక్షన్ పాయింట్లను ప్రారంభించారు. చౌవులపల్లి గ్రామంలో కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోనయపల్లి సర్పంచ్ ధనలక్ష్మి, సంతాపూర్ సర్పంచ్ యాదయ్య, చౌవులపల్లి సర్పంచ్ వజ్రమ్మ, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర కుమార్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిష్టయ్య, మండల పంచాయతీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## నారీ శక్తి ఉగాది అవార్డ్స్ 2026



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్వరమదురిమ కల్చరర్స్ వారి ఆధ్వర్యంలో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు 2026, నారీ శక్తి ఉగాది అవార్డ్స్ 2026 కార్యక్రమంలో, స్థానిక త్రివేణి పాఠశాల విద్యార్థిని కిలారు మోక్షిత సాయి కి భరతనాట్యంలో నారీ శక్తి అచీవ్మెంట్ అవార్డు అందజేయడం జరిగింది. ఈ అవార్డు రావడం పట్ల విద్యార్థిని తల్లిదండ్రులు కృష్ణవేణి-అప్పారావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో అత్యుత్తమ శిఖరాలు అందుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చీఫ్ కోఆర్డినేటర్ నగేష్ , అలాగే స్వర మధురిమ కల్చరల్స్ సెక్రటరీ లక్ష్మీ ప్రసన్న పాల్గొని వివిధ రంగాల్లో మహిళలకు నారీ శక్తి అవార్డ్స్ అందజేయడం జరిగింది.

## విధుల్లో నిర్లక్ష్యం - రికార్డుల అస్తవ్యస్తం

### ఫరూక్ నగర్ మండలంలో ఇద్దరు గ్రామపంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్
### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఉత్తర్వులు జారీ
### ఫరూక్ నగర్ మండల పంచాయతి అధికారికి ఛార్జ్ మెమో




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 10 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలో ఇద్దరు గ్రామ పంచాయతీ కార్యదర్శులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సస్పెండ్ చేశారు. వీరితోపాటు మండల పంచాయతీ అధికారికి చార్జ్ మెమో జారీ చేశారు. ఫరూక్ నగర్ మండలంలోని కాశిరెడ్డి గూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి వాసవా చారి, అదేవిధంగా బూర్గుల గ్రామ కార్యదర్శి సరోజలను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వాసవా చారి రికార్డుల నిర్వహణలో విఫలం చెందడమే కాకుండా ఉద్యోగంలో అలసత్వం ప్రదర్శించినందుకు అతనిపై సస్పెన్షన్ వేటు పడింది. అదేవిధంగా బూర్గుల గ్రామ కార్యదర్శి సరోజ ఎలాంటి అనుమతులు లేకుండా సెలవుపై వెళ్లిపోవడం ఉద్యోగం పట్ల నిర్లక్ష్యం చేయడంతో ఆమెను కూడా సస్పెండ్ చేసుకున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శులను దిశా నిర్దేశం చేయడంలో ఫరూక్ నగర్ మండల పంచాయతీ అధికారి జయంత్ రెడ్డి విఫలం కావడంతో ఆయనకు కూడా కలెక్టర్ ఛార్జ్ మెమో జారీ చేశారు. ఈనెల తొమ్మిదిన జిల్లా పంచాయతీ అధికారి ఆయా గ్రామాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ లోటుపాట్లు గ్రహించిన అనంతరం నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేశారు.

## శ్రీ భాషిత పాఠశాల విద్యార్థి అబాకస్ లో అంతర్జాతీయ స్థాయికి ఎంపిక




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 10 ఆర్మూర్ నేటి శుభోదయ : ఆర్మూర్ పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాల నాలుగవ తరగతి విద్యార్థి అయినా వి.రిష్విక్ అబాకస్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణం.ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన అబాకస్ జాతీయస్థాయి పోటీలలో స్టార్ జూనియర్ లెవెల్ ఫోర్ లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి అంతర్జాతీయ స్థాయి అబాకస్ పోటీలకు ఎంపికయ్యాడు.చిన్న వయసులోనే గణితంలో వేగంగా లెక్కలు చేయగల సామర్థ్యాన్ని చూపిస్తూ మంచి ప్రతిభను చాటుకున్నాడు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందిస్తూ,భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థి తల్లిదండ్రులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ..శ్రీ భాషిత పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం పాఠ్యాంశాలతో పాటు అబాకస్,సైన్స్ ఫెయిర్,క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు వంటి విభిన్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము అన్నారు.విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడం మా ముఖ్య లక్ష్యం.మా విద్యార్థి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉంది.ఇలాంటి విజయాలు ఇంకా సాధించాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మహేశ్వరం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మంచినీళ్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 10:): మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామంలో 7వ వార్డు మెంబర్ సభ్యులు మంచినీళ్ల శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అమీర్‌పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,అమీర్పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండమోని అంజయ్య,అమీర్‌పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కాంటెస్ట్ వర్కల యాదగిరి గౌడ్,అమీర్‌పేట్ గ్రామ శాఖ అధ్యక్షుల మన్నపల్లి వెంకటేష్ గౌడ్,మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

## నూనె గింజల సాగు, కిచెన్ గార్డెన్ పై అవగాహన సదస్సు

## మండల వ్యవసాయ అధికారిని డాక్టర్ నవ్య



మంథని, మార్చి-10 నేటి శుభోదయ: ప్రకృతి వ్యవసాయం ఎంతో లాభదాయకమని మంథని మండల వ్యవసాయ అధికారిని డాక్టర్ నవ్య అన్నారు. మంగళవారం మంథని మండలం సూరయ్యపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఏటీఎంఏ వరిలో మేలైన రకల సాగు, నానో ఫర్టిలైజర్స్ వల్ల లాభాలు, నూనె గింజల సాగు, ప్రకృతి వ్యవసాయం, కిచెన్ గార్డెనింగ్ మీద అవగాహనపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉద్యానవన వైస్ ప్రిన్సిపల్, సర్పంచ్, ఉప సర్పంచ్ పాల్గొని మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య మాట్లాడుతూ నూనె గింజల సాగు, కిచెన్ గార్డెన్ మీద రైతులకి అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్

## శంషాబాద్ వద్ద మెట్రోతో అనుసంధానం

## హైదరాబాద్ కేంద్రంగా మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్ల ప్రతిపాదన



హైదరాబాద్, నేటి శుభోదయ ::: శంషాబాద్ వద్ద హైస్పీడ్ రైల్ టెర్మినల్‌కు మెట్రో రైలు అనుసంధానం విమానాశ్రయం, ఓఆర్ఆర్, మెట్రో, బుల్లెట్ రైలు ఒకేచోట కలిసేలా మెగా జంక్షన్ ప్రాజెక్టుపై క్షేత్రస్థాయి అధ్యయనానికి అధికారులకు ప్రభుత్వ ఆదేశాలు రాజధాని నగర రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు రంగం సిద్ధమవుతోంది. నగర శివారులోని శంషాబాద్ కేంద్రంగా ఏర్పాటు కానున్న హైస్పీడ్ రైల్ (బుల్లెట్ ట్రైన్) నెట్‌వర్క్‌ను మెట్రో రైలుతో అనుసంధానించే బృహత్ ప్రణాళికపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మెగా ప్రాజెక్టుపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ అయినట్లు విశ్వసనీయ సమాచారం. కేంద్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, పుణె నగరాలకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రతిపాదించిన విషయం తెలిసిందే. గంటకు 300 నుంచి 350 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ రైళ్ల కోసం శంషాబాద్ విమానాశ్రయానికి దగ్గరలో ఉన్న బహదూర్‌గూడ, రషీద్‌గూడ ప్రాంతాల్లో భారీ టెర్మినల్ నిర్మించనున్నారు. ఇందుకోసం అవసరమైన సుమారు 500 ఎకరాల భూమిని సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సుముఖత చూపింది. మరోవైపు, మెట్రో రెండో దశలో భాగంగా నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి, అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు కొత్త లైన్లు నిర్మిస్తున్నారు. ఈ మెట్రో మార్గాలను నేరుగా ప్రతిపాదిత హైస్పీడ్ రైల్ టెర్మినల్‌తో కలపాలని ప్రభుత్వం యోచిస్తోంది. తద్వారా శంషాబాద్ విమానాశ్రయం, ఔటర్ రింగు రోడ్డు, మెట్రో రైలు, బుల్లెట్ ట్రైన్ అనే నాలుగు ప్రధాన రవాణా వ్యవస్థలు ఒకేచోట కలిసేలా ఒక మెగా జంక్షన్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## అమీర్ పేట్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా. వెంకటేష్ గౌడ్

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా వెంకటేష్ గౌడ్





(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 10:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ..నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా అమీర్పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన మన్నన్ పల్లి వెంకటేష్ గౌడ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం అమీర్పేట పద్మావతి ఫంక్షన్ హాల్లో మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండమోని అంజయ్య ముదిరాజ్, వర్కల యాదగిరి గౌడ్, ఆవుల యాదయ్య, కేజే ప్రసాద్, తొంట ఈశ్వరయ్య, గళ్ళ యాదయ్య , ఆవుల రఘుపతి, తాళ్ల రమేష్ గౌడ్, సాంబ మల్లేష్, కడల భాస్కర్, వర్కల రమేష్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి ఎర్ర చంద్రమోహన్, హైతబాద్ రాజేందర్, గళ్ళ అనిల్, వంశీ గౌడ్, నీరటి మల్లేష్, బస్వా యాదయ్య, తాళ్ల అంజయ్య, వర్కల సత్తయ్య, లింగాల బాలరాజు, బొమ్మ శ్రీనివాస్ గౌడ్ , బీర్ల ప్రశాంత్, సిహెచ్ అనిల్, కార్తీక్ గౌడ్, భరత్, తొంట సంతోష్, కంది వినయ్, వార్డ్ మెంబర్లు డప్పు జనార్దన్, మహమ్మద్ షఫీ, మంచినీళ్ల శ్రీనివాస్ తదితరుల నాయకులతో కలిసి వెంకటేష్ గౌడ్ ను అమీర్పేట గ్రామ అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల విద్యుత్, 500 కే ఉచితంగా గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం, ముస్లిం మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు , ఇలాంటి పథకాలు మరెన్నో అర్హులందరికీ అందే విధంగా కృషి చేస్తానన్నారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి, గౌరవప్రదమైన జీవన ప్రమాణాలను కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. కేఎల్ఆర్ సహకారంతో అమీర్పేట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టీ సీనియర్ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల్ సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు

## ఉప్పుగడ్డ తండాలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో పారిశుధ్య కార్యక్రమం-సర్పంచ్ నేనావత్ రాజు నాయక్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని ఉప్పుగడ్డ తండా గ్రామ పంచాయతీలో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపంలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేనావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో కాలనీలో శుభ్రత పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ, ఏఈ,గ్రామ సెక్రటరీ శ్రీనివాస్,ఉప సర్పంచ్ మోహన్,వార్డు సభ్యులు శ్రీను,రవీందర్, పరమేష్, శివ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు మరియు కాలనీ వాసులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ నేనావత్ రాజు నాయక్ తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## అంగోజు భాస్కర్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### -ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పెంజర్ల యాదయ్య



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 10:): అంగోజు భాస్కర్ నాయక్‌కు పుట్టినరోజు సందర్భంగా రామచంద్రగూడ గ్రామ ఉప సర్పంచ్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మహేశ్వరం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీధర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పెంజర్ల యాదయ్య,డబుల్ కూడా గ్రామ శాఖ అధ్యక్షులు గోరా దయాకర్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. అంగోజు భాస్కర్ నాయక్ ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు ఆరోగ్యంగా,ఆనందంగా జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు.

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

- 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆది పుష్కరాలు
- 2028 జూలై 13 నుంచి 24 వరకు అంత్య పుష్కరాలు
- తెలంగాణ బ్రాండ్' ప్రతిబింబించేలా ప్రతిష్ఠాత్మక ఏర్పాట్లు
- సమన్వయలోపం తలెత్తకుండా స్పెషల్ ఆఫీసర్, శాఖలవారీగా నోడల్ అధికారులు
- ఈ నెలఖారుకు డీపీఆర్ పూర్తి... తొలి దశలో 'టైర్ - 1' ప్రాంతాల్లో పనులు
- కేబినేట్ సబ్ కమిటీ తొలి సమావేశంలో మంత్రులు



మంథని/పెద్దపల్లి, మార్చి-10 నేటి శుభోదయ: కుంభమేళా తరహాలోనే గోదావరి పుష్కరాలనూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని 'గోదావరి పుష్కరాలు 2027' క్యాబినేట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. 'తెలంగాణ బ్రాండ్' మార్మోగేలా... మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన కమిటీ తొలి సమావేశంలోలి... సభ్యులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కర నిర్వహణ తేదీలు, సంబంధిత శాఖల సన్నద్ధత, భవిష్యత్తు కార్యాచరణను సమీక్షించి... అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సరస్వతీ పుష్కరాలు, సమ్మక్క సారక్క జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిందన్నారు. అదే స్ఫూర్తితో... మరింత రెట్టించిన ఉత్సాహంతో రాబోయే గోదావరి పుష్కరాలనూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆది పుష్కరాలు, 2028 జూలై 13 నుంచి 24 వరకు అంత్య పుష్కరాలను నిర్వహించాలని వేద పండితులు నిర్ణయించారన్నారు. సుమారు 8 కోట్ల మంది భక్తులు ఈ పుష్కరాలకు తరలి వచ్చే అవకాశముందని, అందుకు అనుగుణంగానే గోదావరి ప్రవహించే జిల్లాల్లో... ప్రముఖ దేవాలయాలను అనుసంధానిస్తూ... 96 ప్రాంతాలను పుష్కరాల కోసం ప్రత్యేకంగా ఎంపిక చేశామన్నారు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆయా చోట్ల క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఘాట్లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర, జిల్లా ప్రణాళికలను ప్రత్యేకంగా రూపొందిస్తున్నామన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వీలైనంత వేగంగా పనుల్ని ప్రారంభించేలా ముమ్మర కసరత్తు చేస్తున్నామన్నారు. ఈ నెల చివరి నాటికి డీపీఆర్ లను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. తొలి దశలో భాగంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు రద్దీ అధికంగా ఉండే తొమ్మిది ప్రాంతాలను 'టైర్ -- 1' కింద ఎంపిక చేశామన్నారు. సమన్వయలోపం తలెత్తకుండా గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్, శాఖల వారీగా నోడల్ అధికారులను నియమిస్తామన్నారు. ప్రతి ఘాట్ దగ్గర ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఎమర్జెన్సీ రూట్, అత్యాధునిక వైద్య సౌకర్యాలు, పార్కింగ్ తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. పుష్కర ఏర్పాట్లలో రాజీపడే ప్రసక్తే లేదని, పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అత్యంత పకడ్బందీగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.



# స్కూలుకు 'తాళం'.. విద్యార్థుల 'ఆక్రందన..

### విట్యాల హెచ్ఎం నిర్లక్ష్యంపై ఉగ్రరూపం దాల్చిన విద్యార్థులు..

### హెచ్ఎం రాకను నిరసిస్తూ విద్యార్థులు పాఠశాలకు తాళం వేసి, నేరుగా సర్పంచ్ ఇంటికి వెళ్లారు..

### మీకు పనులు ఉంటే మా సార్ ని అక్కడే ఉంచుకోండి..

### మాకు పాఠాలు చెప్పేందుకు ఇంకో టీచర్‌ని పంపండి..




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 10 : షాద్నగర్ నియోజకవర్గం ఫరక్ నగర్ మండలంలోని గ్రామంలో




ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం "బడిబాట" అంటూ విద్యార్థులను బడికి రమ్మని పిలుస్తుంటే, మరోవైపు బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఒక ప్రధానోపాధ్యాయుడు మాత్రం విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేశారు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం విట్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది...

**జనవరి 26న కనిపించారు.. మళ్ళీ ఇప్పుడో..**

పాఠశాలకు హెడ్ మాస్టర్ , పైగా ఆయనే ఇంగ్లీష్ టీచర్. కానీ, ఆయన దర్శనం విద్యార్థులకు 'అమావాస్య కో పున్నానికో' అన్నట్లుగా మారింది. జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున జెండా ఎగురవేసేందుకు వచ్చిన సార్, మళ్ళీ ఇప్పటివరకు పాఠశాల గడప తొక్కలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఇంగ్లీష్ బోధించే వారు లేక వారి చదువులు "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్న చందంగా మారాయి. పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం మరో కొన్ని రోజుల్లో వార్షిక పరీక్షలు ఉన్న తరుణంలో, సిలబస్ పూర్తి చేయాల్సింది పోయి, 'ఏదో పని ఉంది' అంటూ కాలక్షేపం చేయడంపై విద్యార్థులు మండిపడుతున్నారు.ఒక సబ్జెక్టులో ఫెయిల్ అయినా మా జీవితాలు ఆగమైపోతాయి, మా బతుకులతో ఎందుకు ఆడుకుంటున్నారు?" అంటూ పదో తరగతి విద్యార్థులు కన్నీటి పర్యంతమవుతున్నారు. అరకొరగా వచ్చి వెళ్లే సార్, కనీసం పాఠాలు చెప్పే తీరిక లేనంతగా ఏ పనుల్లో నిమగ్నమయ్యారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఎంఈఓ సమాధానంపై విస్మయం.. హెచ్ఎం రాకను నిరసిస్తూ విద్యార్థులు పాఠశాలకు తాళం వేసి, నేరుగా సర్పంచ్ ఇంటికి వెళ్లారు. సర్పంచ్ ఈ విషయంపై ఎంఈఓ కి ఫోన్ చేయగా,మీ ప్రిన్సిపాల్ గారికి వేరే పని ఉంది, 12వ తేదీ తర్వాత వస్తారు" అని సమాధానం ఇవ్వడం కొసమెరుపు. ప్రభుత్వ పాఠశాల అంటే విద్యార్థులకు విద్యను అందించడమా.. ? లేక అధికారుల వ్యక్తిగత పనులు చక్కబెట్టుకోవడమా? అని విద్యార్థులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. మీకు పనులు ఉంటే మా సార్ ని అక్కడే ఉంచుకోండి, మాకు పాఠాలు చెప్పేందుకు ఇంకో టీచర్‌ని పంపండి. మా చదువులను ఎందుకు ఆగం చేస్తున్నారు..?

**విట్యాల పాఠశాల విద్యార్థుల ఆవేదన.**

**సీఎం రేవంత్ రెడ్డి ఆశయాలకు తూట్లు!**

ఒక్క విద్యార్థి ఉన్నా సరే పాఠశాలను నడిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తుంటే, ఇక్కడ వందలాది మంది విద్యార్థులు ఉన్నా బోధించే టీచర్ లేకపోవడం ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యానికి అద్దం పడుతోంది. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ, విధులకు గైర్హాజరవుతూ, విద్యార్థుల భవిష్యత్తును కాలరాస్తున్న ఇలాంటి టీచర్లపై మరియు వారికి వత్తాసు పలుకుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే సదరు హెచ్ఎంను సస్పెండ్ చేయాలని విట్యాల గ్రామస్థులు మరియు విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు..

## పెండింగ్ ఫైళ్లను మార్చి 16లోపు పరిష్కరించాలి:కలెక్టర్

### సిరిగిరిపూర్‌లో కలెక్టర్ నారాయణ రెడ్డి ఆకస్మిక తనిఖీ-సర్పంచ్ కృష్ణవేణి శీను





(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 10:): రంగారెడ్డి జిల్లా:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతంగా కొనసాగిస్తూ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు.మంగళవారం 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సిరిగిరిపూర్ గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సిరిగిరిపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం,ప్రాథమిక పాఠశాల,మహేశ్వరం ప్రధాన రహదారి వద్ద జరుగుతున్న శుభ్రత పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శీను కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ కార్యకలాపాలను సమీక్షించి స్థానిక పరిపాలనను మరింత మెరుగుపరచేందుకు అధికారులతో చర్చించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులు,ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు బోధిస్తున్న విధానాన్ని కూడా పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం ప్రధాన రహదారిపై జరుగుతున్న శుభ్రత పనుల పురోగతిని సమీక్షించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎటువంటి ఫైళ్లు పెండింగ్‌లో లేకుండా మార్చి 16వ తేదీ లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు గ్రామ,మండల,నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో 99 రోజులపాటు కార్యచరణ ప్రణాళిక అమలు చేయాలని తెలిపారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని సూచించారు. అధికారులు తమ పరిధిలోని అంశాలను దశల వారీగా పూర్తి చేయాలని చెప్పారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,రోడ్లపై చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, సేకరించిన చెత్తను వెంటనే తరలించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి,ఎం.పి.ఓ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగులోని తండాలో ముమ్మర పారిశుద్ధ్య పనులు

### గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 10): మహేశ్వరం మండలం నాగులోని తండా గ్రామంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ముమ్మర పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్ తెలిపారు. మంగళవారం గ్రామ ఉపసర్పంచ్,గ్రామ సెక్రటరీ,వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని రోడ్లు,వీధులు, ప్రకృతి పల్లెవనం ప్రాంతాల్లో విస్తృతంగా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలైన పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా,వీధి దీపాల పనితీరును మెరుగుపరచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. బడి,గుడి పరిసరాల్లో కూడా ప్రత్యేకంగా శుభ్రత పనులు నిర్వహించినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో అన్ని వార్డుల్లో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## అంగోత్ భాస్కర్ నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నడికుడ శివ



(నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 10:): మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం రామచంద్ర గూడ గ్రామ ఉప సర్పంచ్ అంగోత్ భాస్కర్ నాయక్, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నడికుడ శివ మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు తో పాటుగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు నాగిరెడ్డిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కార్తిక్,రామచంద్ర కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 10 నేటి శుభోదయ : మంగళవారం మున్సిపల్ కమిషనర్ దిలీప్ ఉదయం జోన్ -2 గోల్ హనుమాన్ ఆఫీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా ప్రాపర్టీ టాక్స్ వసూలు కోసం నియమించబడిన ప్రత్యేక సిబ్బందితో సమీక్ష నిర్వహించి టాక్స్ కలెక్షన్ ని మరింత వేగవంతం చేయాలని పలు సూచనలు చేయడం జరిగింది.ఇట్టి సమీక్షలో సాయిచంద్ డి ఈ,ఏఈ ఇతరులు పాల్గొనడం జరిగింది.

## మంథని మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్

### మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్



మంథని, మార్చి-10 నేటి శుభోదయ: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో మంగళవారం మంథని మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెం. 03 అంబేద్కర్ నగర్ కాలేజీ గ్రౌండ్ లో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో మురికి కాలువలు, రోడ్లను, ముండ్ల పొదలు శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కుర్ర లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పకాలిక వృత్తి నైపుణ్య కోర్సులతో యువతకు ఉపాధి అవకాశాలు మెండు

### కోర్సుల శిక్షణా కార్యక్రమాల ప్రారంభోత్సవంలో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వైదేహి.

### ఓల్డ్ సీటి ఐటిఐలో రోబోటిక్ కోర్సులతో పాటు ఉపాధి కోరుకునే యువతకు కొత్త కోర్సులు:ప్రిన్సిపాల్ ఎస్.రేణుక.



చార్మినార్,మార్చి10(నేటి శుభోదయ):స్వల్పకాలిక వృత్తి నైపుణ్య కోర్సులు చేసే యువతకు ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వైదేహి అన్నారు.ఐటిఐలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుతో ప్రభుత్వం రోబిటిక్స్ కోర్సులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆమె గుర్తు చేశారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వైదేహి ఓల్డ్ సీటి ఐటిఐ,ఏటిసిలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె 99 రోజుల కార్యాచరణ ప్రణాళికతో కూడిన స్వల్పకాలిక కోర్సుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఓల్డ్ సిటీ ఐటిఐ,ఏటిసి ప్రిన్సిపాల్ ఎస్.రేణుక విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ..ఆధునిక,సాకేంతిక కోర్సుల ద్వారా అనేక ఉపాధి మార్గాలు ఉన్నాయన్నారు.పారిశ్రామిక శిక్షణ,అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులతో పాటు అందుబాటులో ఉన్న స్వల్పకాలిక వృత్తి నైపుణ్య కోర్సుల వైపు యువత దృష్టిసారించాలని సూచించారు.వారు ఎంచుకునే ఆయా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని పేర్కన్నారు.ఈ కార్యక్రమాన్ని ఖులికఖతుబ్ షా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పరమేశ్వరి,నాస్కామ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ హిమాబిందు,ఓల్డ్ సిటీ ఐటిఐ,ఏటిసి అధ్యాపకులు,సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామ అభివృద్దే నా లక్ష్యం సర్పంచ్

### వెల్జాల్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులు మొదలు



నేటి:శుభోదయ తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ వారణాసి రాములమ్మ,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మురుగు నీరు కాలువ చివర ఇంకుడు గుంతలను నిర్మించుటకు స్థలం కేటాయించి ఇంకుడు గుంత నిర్మాణనికి స్థలాన్ని పరిశీలించి, గ్రామంలోని మురుగు నీరు కాలువలపై బ్లీచింగ్ పౌడర్, పిచికారి చేయడం జరిగింది.గ్రామంలోని మినీ వాటర్ ట్యాంక్ ల దగ్గర శుభ్రం చేసి ఆ పరిసరాలలో శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్, పిచికారి చేయడం జరిగింది.కార్యక్రమంలో కార్యదర్శి శరత్ యువ నాయకులు వానరాశి వెంకటేష్,విజయ్ కుమార్ వార్డు సభ్యులు ఆంజనేయులు, సుభాన్,కరోబార్ రవి,చంద్రకళ, పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగేందర్ గౌడ్ ఇంటిని సందర్శించిన

### జూనియర్ ఎన్టీఆర్ మాతృమూర్తి



నేటి శుభోదయ వికారాబాద్ 10 మార్చి : ప్రముఖసినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ మాతృమూర్తి శాలిని ఇటీవల హైదరాబాద్‌లోని వికారాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు నాగేందర్ గౌడ్ నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నాగేందర్ గౌడ్ కుమారుడు రాజేందర్ గౌడ్ ఆమెను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, శాలువాతో సన్మానించి గౌరవం తెలిపారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగగా, పరస్పరం క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కూడా పాల్గొని ఆమెకు ఆత్మీయ స్వాగతం పలికారు. కార్యక్రమం ఆత్మీయంగా సాగి, అక్కడున్న వారందరితో ఆమె స్నేహపూర్వకంగా ముచ్చటించారు.

## రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

### టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,నగర మేయర్ ఉమారాణి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 10 నేటి శుభోదయ : నిజామాబాద్‌లో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం సహనం,సేవాభావం, సోదరభావానికి ప్రతీక అని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ముస్లిం కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.పేద ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ఈ రంజాన్ తోఫాలను అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్,నిజామాబాద్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ,నూడా చైర్మన్ కేశా వేణు,డిసిసి పట్టణ,నగర అధ్యక్షులు నాగేష్ రెడ్డి,బొబ్బిలి రామకృష్ణ,ఇతర ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు. అందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు ?

## హైదరాబాద్ చేరుకున్న నూతన గవర్నర్

### నేడు తెలంగాణ నూతన గవర్నర్ గా ప్రమాణ స్వీకారం?



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణనూతన గవర్నర్‌గా నియమితులైన శివప్రతాప్ శుక్లా హైదరాబా ద్ కు చేరుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు శంషాబాద్ విమానాశ్రయా నికి చేరుకున్న గవర్నర్ దంపతులకుకు సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, మంత్రులు, ఉన్నతాధికారు లు ఘనస్వాగతం పలికారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేపట్టిన గవర్నర్ల బదిలీల్లో భాగంగా హిమా చల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శివప్రతాప్ శుక్లాను తెలంగాణకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తు తం తెలంగాణ గవర్నర్‌గా ఉన్న జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్రకు బదిలీ అయ్యారు.

### 16న అసెంబ్లీలో నూతన గవర్నర్ తొలి ప్రసంగం

బుధవారం హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ చేతుల మీదుగా కొత్త గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు లోక్ భవన్‌లో జరుగుతున్నాయి. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ సమావేశాల తొలి రోజున ఉభయ సభలను ఉద్దేశించి నూతన గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన తొలి ప్రసంగం చేయనున్నారు. ఆరోజు నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధిం చిన బడ్జెట్‌ను ప్రవేశపెట్ట నుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శివప్రతాప్ శుక్లా బీజేపీలో సీనియర్ నేతగా సుదీర్ఘ కాలం పనిచేశారు. యూపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 2017 నుంచి 2019 వరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా సేవలందించారు. ఫిబ్రవరి 2023 నుంచి హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

## తొలి మహిళా ఉపాధ్యాయురాలు

### సాంఘిక సంస్కర్త బడుగు బలహీన వర్గాల నాయకురాలు కీర్తిశేషులుశ్రీమతి సావిత్రిబాయి పూలే 129 వర్ధంతి నివాళులర్పించిన సంగారెడ్డి జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గం.





సంగారెడ్డి మార్చ్ 10 నేటి శుభోదయ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లాబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ ఆధ్వర్యంలోఈరోజు సంగారెడ్డి విద్యుత్ కార్యాలయ ఆవరణలో గల మహాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసిఘనంగానివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో మల్లికార్జును పాటిల్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సుమారు 160సంవత్సరాల క్రితమే బడుగు బలహీన వర్గాలకు మరియు స్త్రీలకు ఎన్నో కష్టనష్టాలు కూర్చి విద్యాబోధన చేశారు మరియు బాల్య వివాహాలు వ్యతిరేకించారు తన భర్తతోపాటు ప్రతి ఉద్యమంలో పాల్గొని ప్రజలను చైతన్య పరిచారు 1890లో తన భర్త చనిపోతే చితికి నిప్పంటించి ఆదర్శ మహిళల గానిలబడ్డారు ఎన్నో సంస్కర్తలు చేసిన సావిత్రిబాయి పూలే ఆదర్శ మహిళ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి ఉపాధ్యక్షులు అంజయ్య కార్యదర్శులు శ్రీనివాస్ జగన్ గౌడ్ విశ్వపతిప్రభు సంగమేశ్ జిల్లామహిళా నాయకురాలు మంగ గౌడ్ జిల్లా కార్మిక విభాగ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

## త్వరలో 4 రాష్ట్రాలకు ఎన్నికలు




హైదరాబాద్, నేటి శుభోదయ ::: దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను ఈ వారం లోగా ప్రకటించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి. అసోం, కేరళ, తమిళ నాడు, పశ్చిమ బెంగాల్, రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంత మైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని సమాచారం. ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని పూర్తి స్థాయి ఎన్నికల సంఘం బృందం బంగాల్లో పర్యటిస్తోంది. ఆ బృందం లో ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి కూడా ఉన్నారు.బంగాల్లో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన తర్వాత బుధవారం బృందం దిల్లీకి తిరిగి వెళ్లనుంది. అక్కడ ఎన్నికల ఏర్పాట్లపై అన్ని రాష్ట్రాల్లో సమీక్ష పూర్తి చేసిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశముందని ఎన్నికల సంఘం వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల్లో ఎన్నికల సన్నాహకాలను ఎన్నికల కమిషన్ పరిశీలిం చింది. ఇప్పుడు బంగాల్ సమీక్ష అనంతరం షెడ్యూ ల్ ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ఆ నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ కాలపరిమితులు కూడా ముగింపుకు చేరుకుంటు న్నాయి. అసోం అసెంబ్లీ గడువు మే 20న ముగియనుంది. కేరళ అసెంబ్లీ కాలపరిమితి మే 23న ముగుస్తుంది. తమిళనాడు అసెంబ్లీ గడువు మే 10న ముగియ నుండగా, బంగాల్ అసెంబ్లీ కాలపరిమితి మే 7న ముగియనుంది. అలాగే కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో కూడా ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో పారదర్శకత ను మరింత పెంచేందుకు ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రత్యక్షంగా పర్యవేక్షించేం దుకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ అమలు చేయాలని నిర్ణయించింది. ఎన్నికల సమయంలో జరిగే ప్రక్రియను ప్రత్య క్షంగా పర్యవేక్షించేందుకు ఆ విధానం ఉపయోగపడు తుందని అధికారులు తెలిపారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో జరిగే ఓటింగ్ ప్రక్రియను ఎన్నికల అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించగ లుగుతారు. రిటర్నింగ్ ఆఫీసర్,జిల్లా ఎన్నికల అధికారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. దీంతో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడగలుగుతామని అధి కారులు చెబుతున్నారు.

## కందుకూరు మండలం ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా కుమ్మరి నరేష్



**( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పరిధిలోని 35 గ్రామపంచాయతీల ఉపసర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం కొత్తగూడ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న శుభం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు.ఈ సమావేశంలో భాగంగా కందుకూరు మండలం ఉపసర్పంచ్‌ల ఫోరం కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో అధ్యక్షుడిగా మట్ట శ్రీనివాస్ గౌడ్‌ను నియమించారు.మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా కుమ్మరి నరేష్‌ను ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా ఇమ్మడి జంగయ్య,తేజ నాయక్‌లను ఎంపిక చేశారు.జనరల్ సెక్రటరీలుగా టి.కృష్ణ,డి.శివశంకర్ బాధ్యతలు చేపట్టగా,జాయింట్ సెక్రటరీలుగా డి.నవీన్, లావణ్య ప్రవీణ్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి కందుకూరు మండలంలోని 35 గ్రామపంచాయతీలకు చెందిన ఉపసర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.**

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదునాతన వైద్య పరికరాలు సమకూర్చాలి

### ఎమ్మెల్యేకు విన్నవించిన గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ చంద్రశేఖర్



నేటిశుభోదయ: తలకొండపల్లి: ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామంలో జరిగిన సభలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన సౌకర్యాలు లేనందున అధునాతన మైనటువంటి పరికరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేటాయించగలరని.అదేవిధంగా ప్రాథమిక కేంద్ర 17 గ్రామాలు ఉన్నాయి. నేటి సమాజంలో షుగర్. బిపి.సర్వసాధారణమైందికావు కొత్త యంత్రాలు,ఏర్పాటు చేయగలరని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతిపత్రం అందజేసిన గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ అదే విధంగా గ్రామంలో ఉన్న. సమస్యల గురించి . వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత విజయ్, వాటి సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ సంఘం నూతన కార్యవర్గం ఎంపిక



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం (నేటిశుభోదయ)మార్చి10.: భీమ్ గల్ పట్టణకేంద్రంలో మంగళవారం సేవలాల్ సంఘం సభ్యుల సమక్షంలో జరిగిన సమావేశంలో సంఘం నూతన అధ్యక్షుడిగా బదవత్ భూషన్, ఉపాధ్యక్షులుగా భూక్య సిసిందర్ మరియు బనవత్ అరవింద్, జనరల్ సెక్రటరీగా భూక్య నాగార్జున, కోశాధికారిగా బాధావత్ లింబాద్రి, కార్యవర్గ సభ్యులుగా దశరథ్, మరియు సుమన్ ని, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ, బాధవత్ భూషన్ నాయకత్వంలో సేవలాల్ సంఘం మరింత అభివృద్ధి చెందలని, సమాజ సేవలో ముందుకు సాగలని ఆకాంక్షించారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బాధవత్ భూషన్ కి సంఘం సభ్యులు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. మరియు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

## చల్లటి కబురు, 16 నుంచి వర్షాలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చల్లటి కబురు అందింది. తెలంగాణ రాష్ట్రంలో ఎండలు దంచికొడుతోన్న ఈ తరుణంలో అకాల వర్షాలు పడతాయని వాతావరణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దాదాపు వారం రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉరుములతో కూడిన వడగళ్ల వర్షం పడే ప్రమాదం కూడా ఉన్నట్లు తెలిపారు వాతావరణ శాఖ నిపుణులు. రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, అదిలాబాద్, నల్గొండ లాంటి జిల్లాల్లో కొన్నిచోట్ల వడగండ్ల వర్షాలు పడే ప్రమాదం ఉంచి ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ నెల చివరి దాకా ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతాయని కూడా తెలిపారు. ముఖ్యంగా ఏప్రిల్ మాసంలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చు అని స్పష్టం చేశారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 15వ తేదీ వరకు పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం పగటి ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల నుంచి 40 డిగ్రీల మధ్య నమోదు అవుతున్నాయి. మధ్యాహ్నం అయింది అంటే చాలు, విపరీతంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. బయట కాలు పెట్టలేని పరిస్థితి నెలకొంటోంది. ఇంకా రాత్రి తీవ్రమైన ఉక్కపోతతో జనాలు అల్లాడుతున్నారు.

## నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములకు భిక్ష

### ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 10 నేటి శుభోదయ : మంగళవారం నిజామాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో నిజామాబాద్ హనుమాన్ స్వాములకు భిక్ష (అన్నప్రసాద వితరణ) కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని స్వాములతో కలిసి సామూహిక బిక్ష స్వీకరించారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు.ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ కు అభినందనలు తెలుపుతూ నిన్న ముస్లిం సోదరుల కొరకు ఇఫ్తార్ విందు గాని,ఈ రోజు హనుమాన్ స్వాములకు భిక్ష కార్యక్రమం గాని ఎంతో సంతోషకరంగా ఉన్నాయని,కాంగ్రెస్ పార్టీ మతాలకు అతీతంగా,అన్ని మతాల వారికి సమానంగా కలుపుకోయే పార్టీ అని దీని వల్లనే అందరికీ అర్థమవుతుంది అని అన్నారు.కేవలం ఒక మతం పేరుతో ప్రజలను మభ్యపెట్టేవాళ్ళం కాదు అని,హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని గాంధీ సిద్ధాంతాలను నమ్మేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.నిన్న ఈ రోజు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేసిన ఇఫ్తార్ విందు,భిక్ష కార్యక్రమాలు ఎంతో ఆదర్శమని తెలిపారు.మతభేదాలు లేకుండా అన్ని మతాల వారిని కలుపుకొని పోయే దిశగా బొబ్బిలి రామకృష్ణ అడుగులువేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి,పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,మేయర్ ఉమారాణి రమేష్,కార్పొరేటర్ మనోహర్,బంటు బలరాం,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక కార్యాలయంలో నూతన పాలకవర్గంతో తొలి సమావేశం ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం (నేటిశుభోదయ)మార్చి 10.: భీంగల్ పురపాలక కార్యాలయం నందు మంగళవారం చైర్ పర్సన్ బొదిరె నాగమణిస్వామి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించడం జరిగిందని పట్టణ కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పట్టణన్ని కలిసికట్టుగా అభివృద్ధి చేద్దమని చైర్ పర్సన్ అన్నారు. పలు అంశాలను కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. ఎజెండ అంశాలను కౌన్సిలర్లకు చదివి వినిపించారు. వివిధ శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన అంశాలను కౌన్సిల్ వారికి చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సంటి లతనర్సయ్య. కౌన్సిలర్లు పర్సకుశలత, తోట సతీష్. గులన్న బాలలక్ష్మి, బొదిరె లావణ్య, మమ్మద్ అంజుమ్ అలీ, సందీప్, నీలం రవి, సంగ్యా నాయక్, మల్లెల అనుపమ మరియు మేనేజర్ నరేందర్, డాక్టర్ అజయ్, పవర్ మున్సిపల్ సిబ్బంది ఎలక్ట్రికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 10 నేటి శుభోదయ : జిల్లా కేంద్రంలోని అల్ హమ్రా ఫంక్షన్ హాల్లో ఇఫ్తార్ విందు నిర్వహించిన నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల హాజరైన ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిఆర్ఎస్ హయంలో కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలు నిర్వహించుకున్నాం. ముస్లిం సోదరులకు పవిత్ర పండగ అయిన రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది. మైనార్టీలకు పెద్దపీట వేసిన ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ పార్టీనే. కెసిఆర్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మైనార్టీ సోదరులకు అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తోఫాలు అందజేయడం జరిగింది. షాదీ ముబారక్ ద్వారా చెక్కులతోపాటు నా సొంత డబ్బులతో ఆడపడుచులకు పట్టుచీరలు అందించడం జరిగింది. ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వనీదే. రంజాన్ సందర్భంగా ముస్లింలు 41 రోజులపాటు పవిత్రంగా ఉంటూ ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఈ కార్యక్రమంలో నవీద్ ఇక్బాల్, ఇమ్రాన్ షెహాజాద్, మహ్మద్ మతీన్, అబ్దుల్ బారీ, సనా ఉల్లా ఖాన్, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ సమీ, అబ్దుల్ అజీజ్, మజర్ ఉద్దీన్, తజ్జముల్ ఖాన్, మహ్మద్ హఫీజ్, నయీబ్ ఖురేషి, మహ్మద్ ఇమ్త్యాజ్, యూనిస్, మహ్మద్ ఆరిఫ్, ఇమ్రాన్, మహమ్మద్ వాజీ ఉల్లా (జిల్లా అమీర్ అహ్లే హదీస్), మౌలానా తమీమ్ సాహబ్, హుస్సేన్ భాయ్ (ఎంపీజె) తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో అడుగు అడుగున ట్రాఫిక్ సమస్యే

### ఇబ్బందులు పడుతున్న నగర వాసులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక వార్డులలో రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు నిలిపివేయడం వల్ల ప్రజలకు తీవ్ర సౌకర్యం ఏర్పడుతుంది. ముఖ్యంగా కొందరు ఇంటి యజమానులుతో పాటు కార్ రిపేరింగ్, కార్ వర్ప్ సగం రోడ్లను సైతం ఆక్రమించడం వల్ల చిన్న చిన్న వాహనాలు సైతం వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. అందుకు తోడు పక్కనే స్కూల్స్ ఉండటం వల్ల మర్చిపోయావా వాహనాలు రద్దీగా ఉండటం వల్ల తీవ్ర సౌకర్యం ఎదురవుతుంది. ఇంటి యజమానుల కు పార్కింగ్ ప్లేస్ ఉన్న వారు బయటే వాహనాలు నిలబెడుతున్నారు. రోడ్డు ప్రారంభం నుంచి చివరి వరకు వాహనాలు నిలిపివేయడం తీవ్ర సౌకర్యం ఎదురవుతుంది. పట్టణంలోని కొన్ని ప్రధాన ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు ఉన్నప్పటికీ వాటిని అందులో నిలపకుండా నిలపమని చెప్పకుండా రోడ్లపైనే వాహనాలు నిలిపివేస్తున్నారు. ప్రధాన రోడ్లలోనూ ప్రవేట్ ఆసుపత్రుల వద్ద వాహనాలు రోడ్ల నాక్రమించి నిలిపివేయటం వల్ల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. వైరా రోడ్, నెహ్రూ నగర్, కవిరాజ్ నగర్, రేవతి సెంటర్ తోపాటు ఇతర ప్రధాన రహదారుల్లో వాహనాలు నిలిచిపోవడంతో వల్ల ప్రమాదాలు కూడా ఎదురవుతున్నాయి. ఘర్షణలు కూడా తలెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాన్ని గమనించి తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నారు.

## కోతుల బాధ లేకుండా చేస్తాం

### 10వ వార్డ్ కౌన్సిలర్ పెంటరి రాజు



మంథని, మార్చి-10 నేటి శుభోదయ: మంథని మున్సిపల్ పరిధిలో కోతుల బాధ లేకుండా చేస్తామని 10వ వార్డ్ కౌన్సిలర్ పెంటరి రాజు తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం పదో వార్డు పరిధిలో ప్రత్యేకంగా కోతులను పట్టడానికి బోన్ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. కోతుల సంచారం అధికంగా ఉండడంతో జనజీవనం ప్రశ్నార్థకమవుతుంది. గతంలో కన్నా కోతుల సంచారం అధికం కావడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి తో పాటు కౌన్సిలర్లు కోతుల బెడద లేకుండా చర్యలు తీసుకుంటామని ప్రజల వద్ద వాగ్దానం చేశారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా మున్సిపల్ ఇందుకు సంబంధించిన సిబ్బందిని నియమించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రత్యేకంగా కోతుల కొరకు నియమించిన సిబ్బంది నిరంతరం మున్సిపల్ పరిధిలోని అన్ని వాడల్లో ఈ కార్యక్రమంలో చేయనున్నట్లు కౌన్సిలర్ పెంటరి రాజు తెలిపారు.

## పలు అంశాలపై పార్లమెంటు లో ప్రశ్నించిన ఎంపీ వద్దిరాజు




న్యూఢిల్లీ, హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామీణాభివృద్ధికి ఈ ఏడాది బడ్జెట్లో సుమారు లక్షా 97 వేల కోట్ల రూపాయలను కేటాయించడం శుభపరిణామని, ముఖ్యంగా, ఉపాధి హామీ పథకాన్ని కొత్తగా వికసిత్ భారత్ గ్యారెంటీ పేరుతో మార్చి, పని దినాలను 100 నుండి 125 రోజులకు పెంచడాన్ని స్వాగతిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. పల్లెసీమల అభివృద్ధి, గ్రామీణ సోదరుల ఆర్థిక భద్రతకు ఇది ఎంతోగానో దోహదపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేయాలనుకుంటున్న ఈ అభివృద్ధి నమూనాను, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన చేసి చూపించింది. "దేశం ఈ రోజు ఆలోచించేవాటిని తెలంగాణ ఇంతకుముందే ఆచరించి చూపింది."అని ఎంపీ రవిచంద్ర తెలిపారు. తెలంగాణ నమూనా అంటే కేవలం మాటలు కావు అని, అది ఒక అద్భుతమైన మార్పు అని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధికి బడ్జెట్లో కేటాయించిన నిధుల గురించి రాజ్యసభలో మంగళవారం జరిగిన చర్చలో ఎంపీ రవిచంద్ర పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం""హర్ ఘర్ జల్"" గురించి ఆలోచించక ముందే, తమ ప్రియతమ నాయకులు కేసీఆర్ 43 వేల కోట్లతో ప్రతి పల్లెకు, ప్రతి ఇంటికి నల్లాల ద్వారా స్వచ్ఛమైన తాగునీరందించారని తెలిపారు. ప్రతి గ్రామంలో వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి అద్దంలా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ ది అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. "కేంద్ర ప్రభుత్వ సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన ర్యాంకుల్లో దేశంలోని టాప్-20 ఉత్తమ గ్రామాలలో 19 గ్రామాలు తెలంగాణకు చెందినవే, ఇది కేసీఆర్ దూరదృష్టికి ప్రబల నిదర్శనం"అని ఎంపీ వద్దిరాజు వివరించారు. గ్రామాభివృద్ధి అంటే కేవలం రోడ్లు కాదని, రైతుల కళ్లలో ఆనందమని ఆయన చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతులకు పెట్టుబడి సాయం అందించి, రైతును రాజును చేసిన ఘనత కేసీఆర్ ది అని ఎంపీ రవిచంద్ర కొనియాడారు. కేంద్రం ఇప్పుడు 'లక్షాధికారి దీదీల' గురించి మాట్లాడుతోందని, కానీ తెలంగాణలో మహిళా సంఘాలు పదేళ్లుగా కోట్లాది రూపాయల వ్యాపారాలు చేస్తూ పల్లెల ఆర్థిక వ్యవస్థను నడుపుతున్నాయని ఆయన చెప్పారు. "కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త పథకాలను విజయవంతంగా అమలు చేయాలంటే తెలంగాణలో చెక్ డ్యాంలు ఎలా కట్టారో, గ్రామాలను ఎలా పచ్చగా మార్చారో ఒకసారి అధ్యయనం చేయాలి."అని ఎంపీ రవిచంద్ర సూచించారు. ఈ నిధుల కేటాయింపులపై నాకు కొన్ని అభ్యంతరాలున్నాయని, ఈ దృష్ట్యా కొన్ని సూచనలు చేయదల్చానన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధుల వాటాను 90:10 నుండి 60:40కి తగ్గించడాన్ని తమ బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు. దీనివల్ల రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందన్నారు. గ్రామీణ పేదల సంక్షేమం దృష్ట్యా, పాత పద్ధతిలోనే 90 శాతం నిధులను కేంద్రమే భరించాలని ఆయన డిమాండ్ చేశారు. నిధుల వాటా మార్పుల సాకుతో పేద కూలీల వేతనాలు ఆగకూడదని చెప్పారు. ఆధార్ కార్డులో సాంకేతిక కారణాలు చూపిస్తూ వేతనాలు నిలిపివేయడం అన్యాయమని, పని చేసిన 15 రోజుల్లోపు డబ్బులు నేరుగా వారి ఖాతాల్లో పడేలా కేంద్రం పూర్తి బాధ్యత తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర కోరారు. తెలంగాణ వంటి రాష్ట్రాలకు రావాల్సిన ఉపాధి హామీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిధుల కోత విధిస్తూ గ్రామాల అభివృద్ధిని కుంటుపరచవద్దన్నారు. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన రోడ్లను కేవలం ఊళ్లకే కాకుండా, రైతుల పంటను అమ్ముకోవడానికి మార్కెట్ యార్డుల (మండీల) వరకు అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ వద్దిరాజు సలహా నిచ్చారు ఎంపీలుగా 'దిశ' కమిటీలకు అధ్యక్షత వహిస్తున్నామని, ఈ కమిటీలకు మరిన్ని అధికారాలు ఇస్తే బాగుంటుందని, అప్పుడే క్షేత్రస్థాయిలో అవినీతిని అరికట్టడం సాధ్యమవుతుందని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు. భూ రికార్డుల డిజిటలైజేషన్ చేస్తున్నప్పుడు, మన గ్రామీణ యువతకు ఈ సాంకేతికతపై శిక్షణ ఇస్తే బాగుంటుందని చెప్పారు. "తెలంగాణ ఒకప్పుడు కరువుతో అల్లాడేది, కానీ కేసీఆర్ దృఢసంకల్పంతో ఈ రోజు సస్యశ్యామలంగా మారింది. తెలంగాణలో అమలవుతున్న అత్యుత్తమ విధానాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరుతున్న"అని ఎంపీ రవిచంద్ర అన్నారు. మరింత అభివృద్ధి దిశగా ఈ గ్రామీణ బడ్జెట్ నిధులు సద్వినియోగం కావాలని కోరుకుంటూ, ఈ గ్రాంట్లను తమ పార్టీ బీఆర్ఎస్ పక్షాన సమర్థిస్తున్నానని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత

మంచిర్యాల మార్చి 10, ప్రజాలక్ష్యం బ్యూరో : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం





జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, జిల్లా మహిళా సమైక్య ప్రతినిధి వనితలతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, అందరికీ ఆదర్శంగా ఉన్నత స్థానానికి ఎదగాలని, ప్రతి మహిళ సాటి మహిళకు అండగా నిలబడాలని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని, ప్రతి మహిళ జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్న వారేనని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఎందరో మహిళలు దేశ ప్రధానిగా, రాష్ట్రపతులుగా పదవులు చేపట్టి దేశానికి సేవలు అందించారని తెలిపారు. వారి స్ఫూర్తితో ప్రతి మహిళ ఎదగాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాయని, ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నందిని నృత్య నిలయం- మంచిర్యాల విద్యార్థినులు చేసిన సాంప్రదాయ నృత్యం, సన్నీ సెల్ఫ్ డిఫెన్స్, అకాడమీ చిన్నపిల్లలు చేసిన కరాటే విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రతిభ ఘనపరిచిన వారికి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం సిగ్నేచర్ క్యాంపెయిన్ పై జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జి సి డి ఓ శకుంతల, అధికారులు, మహిళా ఉద్యోగులు, జిల్లా మహిళా సాధికారత సభ్యులు శారద, రాణి, రాజేశ్వరి, మమత,



వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందని భరోసా!గోదా శ్రీరామ్

**రైతు భరోసా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన గోదా శ్రీరామ్ యాదవ్**

**సమయానికి రాని సర్కారు సాయం**

**నాట్లు వేసే సమయంలో అందని పైకం**

**పెట్టుబడి కోసం అప్పులు చేసిన రైతాంగం**

**ముఖ్యమంత్రి మాటకూ గతి లేని వైనం**

**మున్సిపల్ ఎన్నికలు ముగియగానే వేస్తామన్న సీఎం!**

**గడువు దాటినా ఇయ్యని కాంగ్రెస్ ప్రభుత్వం**




నేటిశుభోదయ: తలకొండపల్లి: రాష్ట్ర రైతులందరికీ రైతు భరోసా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ వార్డు సభ్యుడు గోదా శ్రీరామ్ యాదవ్. రైతుబంధు కింద కేసీఆర్ ఇస్తున్నది రూ.10 వేలు మాత్రమే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక రైతుభరోసా కింద ఎకరాకు రూ.15వేలు ఇస్తాం. రెండు పంటలకే ఎట్ల ఇస్తరు. మేము వచ్చాక మూడు పంటలకు ఇస్తాం".. ఇవి ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలు. తీరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక పెట్టుబడి సాయం పథకానికి భరోసా లేకుండా పోయింది. రైతు భరోసా ప్రభుత్వం వెయ్యకపోవడంతో రైతుల అగ్రహారంతో ఉన్నారని ప్రభుత్వం వెంటనే రైతు భరోసా



విడుదల చేయాలని గోదా శ్రీరామ్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. గోదా శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అసలు వస్తుందో..రాదో కూడా తెలియని సందిగ్ధత నెలకొన్నది. ఎన్నికలు వచ్చినయంటే చాలు రైతుభరోసా గుర్తుకొస్తది. ఉమ్మడి జిల్లాలో 5.50 లక్షల మంది ఎదురుచూపులు రైతుబంధు కింద కేసీఆర్ ఇస్తున్నది రూ.10 వేలు మాత్రమే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక రైతుభరోసా కింద ఎకరాకు రూ.15వేలు ఇస్తాం. రెండు పంటలకే ఎట్ల ఇస్తరు. మేము వచ్చాక మూడు పంటలకు ఇస్తాం".. ఇవి ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలు. తీరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక పెట్టుబడి సాయం పథకానికి భరోసా లేకుండా పోయింది. అసలు వస్తుందో.. రాదో కూడా తెలియని సందిగ్ధత నెలకొన్నది. ఎన్నికలు వచ్చినయంటే చాలు రైతుభరోసా గుర్తుకొస్తది. ఎలక్షన్లు అయిపోయినాక దాని ఊసే ఉండదని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. సెప్టెంబర్ మాసంలో వేయాల్సిన డబ్బులు ఫిబ్రవరి వచ్చినా వేయలేదని అన్నదాత ఎదురు చూస్తున్నాడని, ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులకు రైతు భరోసా నగదు రైతుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన గోదా శ్రీరామ్ యాదవ్

# 12న ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**శిక్షణ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి**

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పట్ల అవగాహన**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై**

**సీఎస్ నిర్వహించిన వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు వంటి ప్రజా ప్రతినిధులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్,



మార్చి12న సర్పంచ్, కౌన్సిలర్ లకు ఏర్పాటు చేయనున్న శిక్షణ కార్యక్రమంపై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అంశంపై ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, ఫైల్స్ క్లియరెన్స్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. క్షేత్ర స్థాయి సందర్శనలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ల భాగస్వామ్యం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో ఉండటం గమనించినట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ప్రజా ప్రతినిధికి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం వివిఐపి, వి.ఐ.పి. లకు ఆహ్వానం అందేలా జాగ్రత్తలు పాటించినట్లు అన్నారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు అవసరమైన ఆహారం, ఇతర ఏర్పాట్లు కూడా కల్పించామని, ఆడియో, వీడియో వ్యవస్థ సరిగ్గా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఉదయం సెషన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ, 10 థీమ్స్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టే పనులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంపై అవగాహన కల్పిస్తామని, లంచ్



అనంతరం పిఆర్ చట్టం, మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం సంబంధించి మినెట్ టు మినెట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పిఆర్ చట్టంపై ఇది వరకే శిక్షణ అందించినందున, దానికి కొంత సమయం కేటాయించి, మున్సిపల్ యాక్ట్ ముఖ్యమైన అంశాలు క్లియర్ గా తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. శిక్షణ కార్యక్రమం అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా ఇంటారాక్టివ్ సెషన్ పెట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, విద్య, వైద్య శాఖలో చేపడుతున్న చర్యలు వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, వాటి అమలులో ఎదురయ్యే ఇబ్బందులు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి కూడా స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సిపిఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డిఓ కె. శ్రీరాం, డిపిఓ రాంబాబు, మునిసిపల్ కమీషనర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620